సప్తగిరి రియల్ ఎస్టేట్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.

# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 197 | వెల : 4 | శుక్రవారం 04 జూలై 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12






## పెట్టుబడుల ఆకర్షణలో ముందున్న
# తెలంగాణ

- అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
- దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం
- ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- మలబార్ గోల్డ్ తయారీ యూనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్

**రంగారెడ్డి,జులై 3:** హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరం లో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతు న్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరి స్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై

మిగతావి 2లో

## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత
# పురస్కారం

- రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టిపు వాణిజ్యం
- ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు...పార్లమెంటులో ప్రసంగం
- భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన
- ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు



**న్యూఢిల్లీ,జులై 03:** భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని..

మిగతావి 2లో

## హైదరాబాద్ చేరుకున్న
# ఏఐసీసీ చీఫ్

- ఎయిర్‌పోర్టులో ఖర్గేకు స్వాగతం పలికిన రేవంత్ తదితరులు



**హైదరాబాద్,జులై 3:** తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్ మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూని వర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖర్గేతో భేటీ కానున్నారు. శుక్రవారం నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో

మిగతావి 2లో



## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు

**హైదరాబాద్,జులై 3:** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు శనివారం

మిగతావి 2లో

## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

- చికిత్స కోసం యశోదాలో చేరిక

వివరాలు 2లో

# పదేళ్లపాటు బిసిలు యాదికి లేరా..?

- ఎమ్మెల్సీ కవితకు మహేశ్ గౌడ్ చురకలు



**హైదరాబాద్,జులై 3:** ఎమ్మెల్సి కవిత ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసింది బిఆర్ఎస్ నేతగానా? జాగృతి నాయకురాలి గానా? అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల కోసం కవిత ఉద్యమం ఎక్కడ చేసిందని అన్నారు. పదేళ్ల పాటు బిసిలు గుర్తుకు రాలేదా అంటూ కవితకు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బిసి బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత ఇప్పటిదాకా బిసిల కోసం ఒక్క మాట మాట్లాడిం దా? అని అన్నారు. రాజకీయ శూన్యంలో ఉన్న కవిత ఉనికి కోసమే మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. పదేండ్లు బిసిలకు మాజీ సిఎం కెసిఆర్ ఏం చేశారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల రిజర్వేషన్లు తగ్గించింది కెసిఆర్ కాదా? అని నిలదీశారు. కాంగ్రెస్ లో కోవర్టులున్నారన్న ఎమ్మెల్యే అనిరుధ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనిరుధ్ వ్యాఖ్యలపై

మిగతావి 2లో

## బిసి రిజర్వేషన్ల కోసం
# ఢిల్లీకి అఖిలపక్షం

- ప్రధాని మోడీతో అఖిలపక్షం కోసం బిజెపి రావాలి
- రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బిసి నేతలు ఒత్తిడి తేవాలి
- 17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్



**హైదరాబాద్,జులై 3:** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని విమర్శించారు. రైల్ రోకోకు మద్దతు కోరుతూ బిఆర్ఎస్ సహా అన్ని పార్టీలకు లేఖ రాస్తామని చెప్పారు. గోదావరి- బనకచర్ల విష యంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని,

మిగతావి 2లో



## గ్రూప్ వన్‌లో అవకతవకలపై
# పిటిషన్లు

ఎలాంటి అవకతవకలు లేవన్న టీజీపీఎస్సీ వాదనలు విని విచారాణను నేటికి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,జులై 3:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవా రానికి వాయిదా వేసింది. తెలుగు మీడియం

మిగతావి 2లో

## పైరసీపై కఠిన చర్యలు

- ఎఫ్.డి.సీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు
- సినిమా ఇండస్టీ సమస్యల పరిష్కారానికి కృషి: ఎఫ్.డి.సి ఛైర్మన్ దిల్ రాజు



**/హైదరాబాద్,జులై 3:** సినీ పరిశ్రమలో పైరసీని అరికట్టెందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. గురువారం ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్ ప్రియాంకతో కలిసి సమాచార శాఖ ఎఫ్‌డీసీ బోర్డు రూమ్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రితో పలు కీలక

మిగతావి 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్

(మొదటి పేజీ తరువాయి)

భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

## 5న బిజెపి అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. శనివారం నాడు అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించి.. ఉదయం 10 గంటలకు బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. అనంతరం చార్మినార్ దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారని కమలం పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. బీజేపీ హైకమాండ్ ఆదేశాల మేరకే రామచంద్రరావును పార్టీ చీఫ్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. కానీ, రామచంద్రరావు ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేసిన గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ నామినేషన్ వేయడానికి ప్రయత్నించినప్పటికీ కౌన్సిల్ సభ్యుల బలం లేకపోవడంతో ఆయన నామినేషన్ తీసుకోలేదు. దీంతో అసంతృప్తితో ఉన్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. అలాగే, అధ్యక్ష రేసులో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్‌లు కమలం పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు రామచంద్రారావుకు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. దీంతో కిషన్ రెడ్డి స్థానంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎన్నికయ్యారు. ఆయన శనివారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

## పదేళ్లపాటు బిసిలు యాదికి లేరా..?

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రంగా పరిగణి స్తున్నామని, పార్టీ నేతలు మాట్లాడేటప్పుడు చూసుకుని మాట్లాడాలని సూచించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడితే ఎలా? అని మండిపడ్డారు. క్రమశిక్షణ విషయంలో రాజీపడేది లేదని, బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

## రోశయ్యకు అరుదైన గౌరవం

**• ఆయన జయంతి వేడుకలనుఅధికారికంగా నిర్వహిస్తున్నాం • 16సార్లు బడ్జెట్ సమర్పించిన ఘనత రోశయ్యదే జయంతి • సందేశంలో సిఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్,జులై 3: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఆయన్ను స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రె స్ ప్రభుత్వంలో 16సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని కొనియాడారు. రోశయ్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని తమ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం అరుదైన గౌరవం ఆయనకు కల్పించిందని సిఎం పేర్కొన్నారు. రోశయ్య సుమారు 50 ఏళ్లు రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నా వివాదరహితుడిగా పేరు పొందారని సిఎం అన్నారు. సమైక్య ఎపికి ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్‌గా కూడా ఆయన సేవలందించారని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఎస్ఐ మృతి

సిద్దిపేట,జూలై3: సిద్దిపేట జిల్లాలోని చేర్యాల గేటు వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫిల్మ్‌నగర్ ఎస్ఐ రాజేశ్వర్ మృతి చెందాడు. అర్ధరాత్రి లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో ఫిల్మ్‌నగర్ ఎస్సై రాజేశ్వర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం ఆయన్ను ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద బందోబస్తు ముగించుకొని వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్సై రాజేశ్వర్ స్వస్థలం సంగారెడ్డిలోని చాణక్యపురి కాలనీ. వారం రోజుల క్రితమే హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. రాజేశ్వర్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. 1990లో ఆయన పోలీసు శాఖలో ఉద్యోగంలో చేరారు. ఈ ఘటనతో స్థానిక పోలీసులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## పెట్టుబడుల ఆకర్షణలో ముందున్న తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు. మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిం చారు. 'పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్‌స్టలెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాంఅని సీఎం తెలిపారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు.'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళులర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదా యాలు, వైవిధ్యం, ఇంకా ఘనా - భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం.

## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

**• చికిత్స కోసం యశోదాలో చేరిక**

హైదరాబాద్,జులై 3: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత



కొద్ది రోజులుగా కెసిఆర్ సీజనల్ జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్ కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఆయనకు జ్వరం తీవ్రం కావడంతో ఆస్పత్రికి తీసుకుని వచ్చారు. కెసిఆర్ వెంట భార్య శోభారాణి, కెటిఆర్,హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఉన్నారు.

## బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

(మొదటి పేజీ తరువాయి)

ఎపి సిఎం చంద్రబాబు నాయుడును ఒక్క మాట కూడా అనలేదంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంపై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోకో విజయవంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకోని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎంను ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.

## గ్రూప్ వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని పలువురు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం. అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమేనని వాదించారు. గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్యమంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశారని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఎవాల్యుయేటర్‌కు ఏమైనా మార్గదర్శకాలున్నాయా అని ప్రశ్నించింది. టీజీపీఎస్సీ నుంచి వివరాలు తీసుకొని సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని నిరంజన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. దీంతో విచారణను ఉన్నత న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

## పైరసీపై కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాలు నిర్వహించామని, సినిమా ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే నూతన నిబంధనల రూపకల్పన కూడా చేస్తామని అయన వెల్లడించారు. ఎఫ్‌డీసీ నోడల్ ఏజెన్సీగా , ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సైబర్ సెల్, పోలీస్ శాఖల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సినిమా షూటింగ్‌లకు ఆ÷-లైన్ అనుమతుల ప్రాసెస్‌తో పాటు వీడియో పైరసీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని దిల్ రాజు పేర్కొన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందరం కలిసి ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఫ్‌డీసీ ఎండీ

## అసమర్థ పాలన వల్లే రాష్ట్రంలో యూరియా కొరత:ఎంపి డికె అరుణ



/హైదరాబాద్,జులై 3: రాష్ట్రంలో యూరియా కొరతపై రైతుల్లో అపోహలు కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ నేతలు కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ చేస్తున్న అసత్య ప్రచారాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థ పాలన వల్లే ఏర్పడిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎక్కడా ఎరువుల కొరత లేకపోయినా, ఒక్క తెలంగాణలో మాత్రమే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం దారుణమన్నారు. సరఫరా, నిల్వల ప్రణాళికలో వైఫల్యం వల్లే రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు సరఫరా, నిల్వల ప్రణాళికపై వైఫల్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎరువుల విషయంలో రాష్ట్ర రైతులు ఎలాంటి అపోహాలో పడొద్దని, ఈ రబీ సీజన్‌కు రాష్ట్రానికి అవసరమైన యూరియాను కంటే ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సరఫరా చేసిందన్నారు.రాష్ట్రానికి అవసరం 9.5 లక్షల మెట్రిక్ టన్నులైతే కేంద్రం 12.02 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా పంపిందని గుర్తు చేశారు. ఇదే కాకుండా డీఏపీ, ఎన్‌పికెఎస్ వంటి అన్ని ఎరువులూ రాష్ట్ర అవసరానికి మించి పంపించా మన్నారు. డీఏపీ కోసం 1.47 లక్షల టన్నులు అవసరం ఉండగా, 1.72 లక్షల టన్నులు పంపించడమే దీనికి ఉదాహరణ అని అన్నారు. కేంద్రం ఎప్పటికప్పుడు రాష్ట్ర అవసరాలను అంచనా వేసి అధికంగా సరఫరా చేస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పంపిణీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మార్క్‌ఫెడ్ దివాళా తీసిందని చెబుతూ ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను రైతులపై మోపడం, కొన్ని కోఆపరేటివ్

## అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



**చిక్కడపల్లి, జూలై 3 :** అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత కాలంలో ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ అరుంధతి నగర్ బస్తీలో కొనసాగుతున్న కచ్చామోరీ (స్ట్రాం ) వాటర్ పనులను గురువారం ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు వరద ముప్పు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. దీనిపై అధికారులు కూడా ఆదేశించడం జరిగిందని తెలిపారు. భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ముడారపు రాకేష్ కుమార్, ముచకుర్తి ప్రభాకర్, పాశం రవి, జివై గిరి, ఎస్ టి ప్రేమ, దేవయ్య, పి రాజకుమార్, ఈ విటల్, బి.కిరణ్ కుమార్, సంతోష్, చందు, టింకు, రచ్చ నరేష్, పాండు, బస్తి అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, సుజాత, ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ గీత, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం



**తిరుపతి:** తిరుపతి శ్రీనివాసమంగాపురం శ్రీవారి మెట్టు సమీపంలో ఉన్న శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయం నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపు ప్రారంభమై శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండపానికి చేరుకుంది. అక్కడ క్షేమతలిగ నివేదన చేసి పార్వేట ఉత్సవం నిర్వహించారు. ఇందులో దుష్టశిక్షణ కోసం స్వామివారు మూడు సార్లు బల్లెంను ప్రయోగించారు. ఆస్థానం అనంతరం సాయంత్రానికి స్వామివారి ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికి తీసుకువస్తారు . ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. భజన బృందాలు భజనలు, కోలాటాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏపీవో గోపినాథ్, తదితర అధికారులు, శ్రీవారి సేవకులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## బోనాలకు వేళాయే



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన ఆషాఢ బోనాలు, నగరంలోని ఐటీ కారిడార్‌ను కూడా భక్తి పారవశ్యంలో ముంచెత్తనున్నాయి. తెలంగాణ సమాజానికి, సంప్రదాయాలకు ఆధునికతను జోడిస్తూ.. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీహబ్ వేదికగా తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టీటా) బోనాలు 2025 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర సంస్కృతిని అంతర్జాతీయ వేదికపై నిలబెట్టడానికి టీటా చేస్తున్న కృషికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ ఏడాది ఐటీ బోనాల వేడుకలను జూలై 6న, ఆషాఢ మాసం రెండో ఆదివారం నిర్వహించనున్నారు. ఈ వేడుకలో దాదాపు 21 ఐటీ కంపెనీలకు చెందిన ఉద్యోగులు పాల్గొననున్నారు. అంటే 1500 మంది ఈ వేడుకల్లో పాల్గొంటారు. ఈసారి తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ భాగస్వామ్యంలో ఈ వేడుకలు జరగడం విశేషం. టీటా గ్లోబల్ అధ్యక్షుడు సందీప్ కుమార్ మక్తాలా, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణకు సంస్కృతి పరిరక్షణలో అందిస్తున్న నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఐటీ బోనాల్లో పాల్గొన్న అనుభవాలను గుర్తు చేసుకున్న మంత్రి శ్రీధర్ బాబు, వాతావరణంలో సంప్రదాయాన్ని నిలిపే ఈ వేడుకలు ఎంతో గొప్పవని, టీటా ద్వారా ఈ సంస్కృతి ఆధారిత కదలిక ఐటీ కారిడార్‌లో నిలబెట్టడం అభినందనీయమని ప్రశంసించారు. ఇది సాంస్కృతిక వారసత్వాన్ని ఆధునిక జీవనశైలితో సమ్మిళితం చేసే ఒక అద్భుతమైన ప్రయత్నం.

## రెగ్యులర్‌గా పాఠశాలకు వెళ్తున్న



**ధర్మారం, జులై 3 :** ప్రతీరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతున్న విద్యార్థులకు ప్రోత్సాహంగా నజరానా అందజేసి ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కటికనపల్లి ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ఎన్ మోతీలాల్ నాయక్, సదరు విద్యార్థులకు వారి ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రుల సమక్షంలో అట్టి ప్రోత్సాహక సొమ్మును అందజేసి హెడ్మాస్టర్ వారిని అభినందించారు. వివరాల ప్రకారం.. మూడో తరగతి విద్యార్థిని పీ స్వస్తిక, ఐదో తరగతి విద్యార్థి ఎం చరణ్ పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. ఇంటి నుండి పాఠశాల కు దూరం ఉన్నప్పటికీ క్రమశిక్షణతో హాజరై తరగతిలో సైతం చదువులో మంచి ప్రతిభను కనభరుస్తున్నారు. ఈ విద్యార్థులు మిగతా విద్యార్థుల కంటే ఎంతో ఆదర్శంగా ఉన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు రావడంతో పాటు చదువులో మంచి ప్రతిభను సదరు విద్యార్థులు కనబరచడంతో వారికి ప్రోత్సాహకరంగా ఒక్కొక్కరికి రూ. 2వేలు ఆర్థిక సహాయం అందించాలని పాఠశాల హెడ్మాస్టర్ మోతీలాల్ నాయక్ సంకల్పించారు. దీంతో గురువారం సదరు హెడ్మాస్టర్ ఇద్దరు విద్యార్థులకు చెరో రూ. 2 వేల చొప్పున రూ. 4వేల ఆర్థిక సాయాన్ని వారి ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన అభినందించారు.

## కోరుట్ల ప్రభుత్వ పాఠశాలలో గోరింటాకు వేడుకలు



**కోరుట్ల, జూలై 3 :** కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేతులకు గోరింటాకు పెట్టుకుని విద్యార్థినిలు, ఉపాధ్యాయురాళ్లు సందడి చేశారు. ఈ మేరకు ఆషాఢ మాసంలో గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయులువివరించారు. ఆషాఢమాసంలో ప్రతీ ఏటా ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాళు ,, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రిపోర్టులు కావాలంటే ఫొటో తీసుకోవాల్సిందే

# సీఎం ఇలాఖాలో ఇదీ దవాఖాన పరిస్థితి



**కొడంగల్, జూలై 3:** సీఎం రేవంత్ రెడ్డి ఇలాఖాలోని ప్రభుత్వ దవాఖానల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. కొడంగల్‌లోని 50 పడకల హాస్పిటల్ నుంచి నుంచి 220 పడకల దవాఖానగా అప్‌గ్రేడ్ అయినప్పటికీ పూర్తి సౌకర్యాలు అందుబాటులో ఉండటం లేదని రోగులు వాపోతున్నారు. తాజాగా ప్రింటర్ చెడిపోవడంతో రక్తం నమూనాలకు సంబంధించిన రిపోర్టులు తీసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగైదు రోజులుగా హాస్పిటల్‌లోని సిస్టం ప్రింటర్‌ను మరమ్మతులు చేస్తుండటంతో హాస్పిటల్ సిబ్బంది చేతిరాతతో రోగులకు రిపోర్టులు అందిస్తున్నట్లు తెలిపారు. రక్త నమూనాకు సంబంధించిన రిపోర్టులు కావాలంటే కంప్యూటర్ తెరపై ఉన్న రిపోర్టులను ఫొటో తీసుకోవాల్సిన దుస్థితి తలెత్తుతుందని ఆరోపిస్తున్నారు. పీహెచ్‌సీ దవాఖానను వైద్య విధాన పరిషత్ లో కలపడంతో ఉత్తమమైన వైద్య సేవలు అందుకోవచ్చు అని భావించిన ప్రజలకు నిరాశే మిగులుతుందని పేర్కొంటున్నారు. 50 పడకల దవాఖాన ఉన్నప్పుడే ఇటువంటి పరిస్థితి ఉందంటే 220 పడకల హాస్పిటల్ భవనం పూర్తయితే రోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి ప్రింటర్ మరమ్మతులకే చర్యలు తీసుకోవడం లేదని, ఇక పూర్తిస్థాయి వైద్య సేవలు ఏ విధంగా ఉంటాయోనని ఆందోళన వ్యక్తమవుతున్నది. సాధారణంగా రక్త నమూనాలను స్వీకరించిన రిపోర్టులు రోగి ఫోన్‌కు వాట్సాప్ ద్వారా అందిస్తున్నారు. కానీ ప్రస్తుతం అవి కూడా ఫోన్ సమాచారం ఇవ్వడం లేదని చెబుతున్నారు. తద్వారా హాస్పిటల్‌కు చేరుకొని రిపోర్టు చూసుకోవాల్సి వస్తుందని రోగులు తెలిపారు. ఈ విషయమై ల్యాబ్ సిబ్బంది వివరణ కోరగా ప్రింటర్ చెడిపోయిన కారణంగా చేతిరాత ద్వారా గత నాలుగు ఐదు రోజులుగా రోగులకు రిపోర్టులు అందిస్తున్నామని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



**హైదరాబాద్:** బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. జూలై 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంపై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోను విజయంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైరదాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకొని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబును ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.

## ఎవరికీ భయపడేది లేదు నేను వెనుకబడిన వర్గాల ప్రతినిధిని



**హైదరాబాద్:** క్రమశిక్షణ కమిటీ పరిధిలో ఉన్నా తనను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. పనిచేసే వారిపైనే రాళ్లు విసురుతారని చెప్పారు. నడిచే ఎద్దునే పొడుస్తారన్నారు. 44 ఏండ్లుగా ఇది కొనసాగుతూనే ఉన్నదని తెలిపారు. తాను వెనుకబడిన వర్గాల ప్రతినిధినని, బీసీ కార్డును పట్టుకునే బతుకుతున్నానని వెల్లడించారు. తన సతీమణి, మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన హైదరాబాద్ హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో గ్రూప్ రాజకీయ పరిణామాలపై వివరించారు. తాజా పరిణామాలపై 16 పేజీల లేఖ అందించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను మీనాక్షి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'నేను వెనుకబడిన వర్గాల ప్రతినిధిని. ఒకరి గురించి నేను కామెంట్ చేయను. నాకు ప్రజాబలం ఉంది. చాలా కేసులకే నేను భయపడలేదు. నాకు భయం లేదని ముందు నుంచీ చెబుతూనే ఉన్నా. నేను బీసీ కార్డు పట్టుకునే బతుకుతున్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాను కాబట్టే జనం నా దగ్గరికి వస్తారు. పనిచేసే వారిపైనే కొందరు రాళ్లు వేస్తారు. నడిచే ఎద్దునే పొడుస్తారు. నేను ఎవరికీ భయపడేది లేదు. నాకు ఎలాంటి గ్రూపు రాజకీయాలతో సంబంధం లేదు. వరంగల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ వచ్చేలా చూస్తాం. పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా గెలిపించే బాధ్యత తీసుకుంటానని మీనాక్షి నటరాజన్‌తో చెప్పా. మా సేవల్ని పార్టీ ఉపయోగించుకోవాలని కోరాం. పార్టీకీ మీ సేవలు అవసరమని మీనాక్షీ చెప్పారు. కాంగ్రెస్ పార్టీని బతికించడమే నా ఉద్దేశం. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం నా లక్ష్యం. రేవంత్‌రెడ్డిని ఇంకో పదేండ్లు ముఖ్యమంత్రిగా చూడాలి. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు అండగా నిలుస్తా.' అని మురళి చెప్పారు. తనకు ఇచ్చిన శాఖలకు రాజకీయాలతో సంబంధం లేదు. వరంగల్ స్థానిక సంస్థల న్యాయం చేస్తున్నానని మంత్రి కొండా సురేఖ అన్నారు. తాను నిబంధనల ప్రకారమే పని చేస్తున్నాని చెప్పారు. తన శాఖలో ఉన్న ఫైల్స్ అన్నీ పరిశీలించుకోవచ్చని, మంత్రిగా ఇప్పటివరకు ఎలాంటి తప్పులు చేయలేదని వెల్లడించారు. సుష్మితలో పారేది కొండా మురళి, కొండా సురేఖ రక్తమని, ఆమెకు తమ ఆలోచనలు వంశపారంపర్యంగా రావడంలో తప్పు లేదన్నారు. ఆమె రాజకీయ ఆలోచనలను తప్పు పట్టలేమని తెలిపారు. భవిష్యత్తును ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించుకునే అధికారం ఆమెకు ఉందని, ఈ విషయంలో పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూస్తామని చెప్పారు.

## రాష్ట్రంలో పోలీస్ శాఖ మాత్రమే పనిచేస్తున్నది



**నల్లగొండ :** కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ఒక్క రూపాయి అభివృద్ధి జరగలేదు. కానీ, వందలాది కేసులు పెడుతున్నారు. రాష్ట్రంలో పోలీస్ శాఖ మాత్రమే పని చేస్తుందని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. నల్లగొండ జిల్లా చండూరులో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించన వారిపై అనేక అక్రమ కేసులు పెడుతుంది. చండూరు మున్సిపల్ చైర్మన్ ఇల్లు కూల్చి వేశారు. ఇలా కేసులు పెట్టి భయపెట్టి ఓట్లు వేయించుకుందాం అనుకుంటున్నారని మండిపడ్డారు. పనులు లేక బీఆర్ఎస్ చేసిన పనులకే కొత్తగా బోర్డులు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొత్తగా తెచ్చి వేసిన రోడ్డు లేదు. వ్యవసాయరంగం పూర్తిగా నిర్లక్ష్యం అయిందన్నారు. తెలంగాణ వచ్చే నాటికి నల్లగొండ అఖరులో ఉంటే.. కెసిఆర్ పాలనలో అగ్రస్థానం లో నిలిచిందని గుర్తు చేశారు. ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చేశా. కానీ మళ్లీ కాంగ్రెస్ పాలనలో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా వస్తున్నాయని ఆరోపించారు. నిన్నటి రివ్యూ మీటింగ్ లో వాళ్ల ఎమ్మెల్యేలే అంటున్నారు. ఇదేం సమీక్షా అని. మంత్రులు మాత్రమే మాట్లాడితే మేం ఎందుకు అని ఎమ్మెల్యేలు అనుకుంటున్నారన్నారు. కొంత మంది ప్రజా ప్రతినిధులు పోలీసల నుంచి మామూళ్లు తీసుకోవడం దురదృష్టకరమన్నారు. ఉత్తమ్ నీటి పారుదల, సివిల్ సప్లై శాఖ లపై అవగాహన లేదు. కృష్ణా నదితో పాటు గోదావరి జాలలను సైతం ఆంధ్రకు అప్ప జెపుతున్నారు. సీఎం, మంత్రులు కెసిఆర్‌ను తిట్టడంలోనే పోటీ పడుతున్నారని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ నేతలపై, కార్యకర్తలపై అక్రమకేసులు పెడుతున్నారు. ఇలాంటి కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. సమస్యలపై ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో కాంగ్రెస్ దుర్మార్గలకు చెక్ పెట్టాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఇవ్వాళ చండూరులో జరుగుతున్న పనులన్నీ బీఆర్ఎస్ సర్కార్ ఇచ్చినవే. మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు మేము ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ పనులు మంజూరు ఇచ్చాము. మునుగోడులో ఇప్పుడు అక్కడక్కడా జరుగుతున్న పనులన్నీ కెసిఆర్ హయాంలోనివేనని స్పష్టం చేశారు. కమీషన్స్ కోసం బిల్లులు ఆపడం కాంగ్రెస్ నేతలకే చెల్లిందన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు పాల్వాయి స్రవంతి, రెగట్టే మల్లికార్జున రెడ్డి, మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి స్థలాన్ని కేటాయించొద్దని విద్యార్థి సంఘాల ఆందోళన.



**హనుమకొండ చౌరస్తా, జులై 3:** కాకతీయ యూనివర్సిటీ భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించొద్దని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతలకు దారితీసింది. విద్యార్థి సంఘాల నాయకులు రిజిస్ట్రార్ ఛాంబర్ లో బైఠాయించి నిరసన వ్యక్తం చేయడంతో వారని కేయూ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా, ఇటీవల కేయూ భూములను ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు కేటాయించే విధంగా కేయూ పాలకవర్గం నిర్ణయం తీసుకోవడాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ పాలకవర్గం సభ్యులు స్కూల్ కి కేటాయించిన 15 ఎకరాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఖబర్దార్ స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. కేయూ వీసీ, ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్‌వీ నాయకులు భైరపాక ప్రశాంత్, జెట్టి రాజేందర్, పీడీఎస్‌యూ నాయకులు శ్రవణ్, మహేష్, ఏఐఎఫ్డిఎస్ నాయకులు నాగార్జున, సావిత్రి, బీఎస్ఏ శ్రవణ్, గణేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయికుమార్, స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ నాయకుడు సాయికుమార్, ఏడిఎస్ ఓ మధు, ధర్మ స్టూడెంట్ యూనియన్ నాయకులు అన్నమయ్య అరెస్ట్ ఉన్నారు.

న్యూస్ 9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారు




హైదరాబాద్: మాజీ మంత్రి హరీష్‌రావుకి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణకు నీటి వాటాను కాలరాసిందే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు అని మండిపడ్డారు. కేసీఆర్ తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారని ధ్వజమెత్తారు. ఒక్క నీటి బొట్టు కూడా వదలబోమని సీఎం రేవంత్‌రెడ్డి అనుకున్నారని.. కాబట్టే బనకచర్ల పనులు ఆగిపోయాయని చెప్పుకొచ్చారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మహేష్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు.కవిత బీసీల కోసం ఉద్యమం ఎక్కడ చేసింది: మహేష్ గౌడ్‌బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకి మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత లేఖ రాసింది బీఆర్ఎస్ నాయకురాలిగానా.. జాగృతి నాయకురాలిగానా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్లు బీసీలకు కేసీఆర్ చేసింది ఏంటని నిలదీశారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కవిత ఇప్పటిదాకా బీసీల కోసం ఒక్కమాట అయినా మాట్లాడారా అని నిలదీశారు. రాజకీయ శూన్యంలో ఉన్న కవిత.. తన ఉనికి కోసమే మాట్లాడుతోందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌తో ఆస్తి పంపకాల వాటా కోసమే కవిత తమ ప్రభుత్వం గురించి మాట్లాడుతోందని విమర్శించారు. కవిత బీసీల కోసం ఉద్యమం ఎక్కడ చేసిందని మహేష్ గౌడ్ ప్రశ్నించారు.బీజేపీకి మహేష్ గౌడ్ కౌంటర్‌బీజేపీకి మహేష్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ తెలంగాణ అధ్యక్ష పదవి కోసం బీసీ నాయకుడు దొరకలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అనేకమందికి అవకాశాలు ఇచ్చామని స్పష్టం చేశారు. మైనార్టీలకు త్వరలోనే అవకాశం ఇస్తామని మహేష్ గౌడ్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై మహేష్ గౌడ్ సీరియస్‌కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఉన్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అనిరుధ్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీరియస్ అయ్యారు. అనిరుధ్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఆధారాలు లేకుండా మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉంటామని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.రేపటి సభకు సామాజిక న్యాయ సమరభేరిగా నామ కరణం చేశాం: మహేష్ గౌడ్‌రేపటి సభకు సామాజిక న్యాయ సమరభేరిగా నామకరణం చేశామని మహేష్ గౌడ్ తెలిపారు. ఈరోజు (గురువారం) సాయంత్రం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హైదరాబాద్‌కి వస్తున్నారని చెప్పారు. రేపు (శుక్రవారం) పీఏసీ సమావేశంలో ఖర్గే పాల్గొంటారని అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో గ్రామ అధ్యక్షుల సమావేశాల్లో ఖర్గే పాల్గొంటారని చెప్పుకొచ్చారు. రేపటి సమావేశంలో పలువురు గ్రామ, జిల్లా కమిటీల అధ్యక్షులకు మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గం నుంచి 500 మంది కాంగ్రెస్ నేతలు శుక్రవారం ఎల్బీ స్టేడియానికి వస్తారని మహేష్ గౌడ్ వెల్లడించారు.కాగా. .గురువారం సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్‌కి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే రానున్నారు. తాజ్ డెక్కన్ హోటల్‌లో ఖర్గే బస చేయనున్నారు. రేపు(శుక్రవారం) ఉదయం 10:30కి గాంధీ భవన్‌లో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశం జరుగనుంది. 12 గంటలకు పీసీసీ ఎగ్జిక్యూటివ్స్ సమావేశంలో ఖర్గే పాల్గొననున్నారు. రాష్ట్ర రాజకీయాలు, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ వ్యూహాలపై చర్చించనున్నారు. సాయంత్రం %వాదీ% స్టేడియంలో గ్రామ అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొననున్నారు.

# అన్నదాత సుఖీభవ నిధులపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కీలక ప్రకటన



నెల్లూరు: రాజకీయాలు, కులమతాలకి అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిస్పష్టం చేశారు. ఇవాళ(గురువారం)నెల్లూరు జిల్లాలోని చేజర్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. సూపర్ 6 హామీలను వరుసగా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఎన్టీఆర్ పెన్షన్లు, దీపం పథకం, తల్లికివందనం అమలు చేశామని వెల్లడించారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయబోతున్నామని ప్రకటించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే ఆడబిడ్డ నిధి అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.ఏపీలో త్వరలో 80వేల కొత్త పెన్షన్లు ఇవ్వబోతున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రకటించారు. చేజర్లలో రూ.1.20కోట్లతో గ్రామ కొలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం సంగం బ్యారేజీ పనులని కట్ అండ్ పేస్ట్ లా చేశారని విమర్శించారు. ఇప్పుడు రూ.73 కోట్లతో సంగం బ్యారేజీపై రోడ్ నిర్మాణం చేపట్టి ముంబై హైవేకి కనెక్ట్ చేయబోతున్నామని తెలిపారు. చేజర్లలో రూ.2కోట్లతో చెన్నకేశవ స్వామి ఆలయం పున:నిర్మాణం చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలి



ఆలేరు టౌన్, జులై 03 : ఈ నెల 5న యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ ఆలేరు పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశం గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రం సందర్భంగా గిరి ప్రదక్షిణ చేసేందుకు ఉదయం 6 గంటలకు వస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, జిల్లా, రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మండలాధ్యక్షుడు, పట్టణాధ్యక్షులు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, పట్టణ వార్డు అధ్యక్షులు గిరి ప్రదక్షణలో పాల్గొననున్నట్లు వెల్లడించారు.అనంతరం ఉదయం 9 గంటలకు స్థానిక యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో జరిగే నియోజకవర్గస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హరీష్ రావు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేశ్ గౌడ్, పట్టణ సెక్రటరీ జనరల్ గుండె సంపత్ కుమార్, మాజీ జిల్లా ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, మాజీ కౌన్సిలర్లు బేతి రాములు, రాయపురం నరసింహులు, పాశికంటి శ్రీనివాస్, జింకల రామకృష్ణ యాదవ్, జల్లి నరసిం హులు, జింకల భరత్ యాదవ్, ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు.

# రాజన్న క్షేత్రంలో చతుర్వేద స్మార్త పరీక్షలు

**- వేములవాడలో జరపడం గొప్ప గౌరవం**
**- నాలుగు వేదాలు చదివే పాఠశాల ఇక్కడే**
**- సంతోషం వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ, : వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ వారి చతుర్వేద స్మార్త పరీక్షలు నిర్వహించడం గర్వంగా ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌అన్నారు. దేశ వ్యాప్తంగా మొట్టమొదటి సారిగా పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు వేములవాడ లో ఏర్పాటు చేశారు. విద్వత్ సదస్సులో భాగంగా వేద పండితులకు చతుర్వేద స్మార్త పరీక్షలు నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తుని పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామితో కలిసి రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేశవ్యాప్త వేద పండిత విద్యార్థులు హాజరయ్యే పరీక్షలు వేములవాడలో జరపడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు ప్రభుత్వ విప్ అన్నారు. నాలుగు వేదాలు చదివే పాఠశాల ఒక్క వేములవాడలోనే ఉందని, వేద పండితులకు జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షలు రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించడం అభినందనీయమ న్నారు. ఇదివరకు తిరుమల తిరుపతిలో జరిగే పరీక్షలు ఇప్పుడు రాజన్న సన్నిధిలో నిర్వహించి వారికి పట్టాలు పంపిణీ చేయడం మన ప్రాంతం చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు.

# నల్లగొండ మంత్రులకు పదవులు ఉంటాయో ఊడుతాయో



నల్లగొండ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులకు రానున్న రోజుల్లో మంత్రి పదవులు ఉంటాయో ఊడుతాయో తెలియకుండా ఉందని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా చండూరు లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఈ ఇద్దరు మంత్రులకు ఉన్న జిల్లా ఇన్చార్జ్ పదవులను తొలగించడం చూస్తుంటే వారి చేతగానితనానికి నిదర్శనంగా కనపడుతోందని అన్నారు. ఎమ్మెల్యేలను కూడా జిల్లా సమీక్ష సమావేశంలో మాట్లాడనీయకుండా మంత్రులే పెత్తనం చెలాయించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. బుధవారం జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రులు కనీసం ఎమ్మెల్యేలను కూడా మాట్లాడనీయకుండా అడ్డుకోవడం ఏం ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ శాఖలు పని చేయ కున్నా పోలీసు శాఖ మాత్రమే చాలా చురుకుగా పనిచేస్తుందని ఎద్దేవా చేశారు.జిల్లాకు చెందిన కొంతమంది ప్రజాప్రతినిధులు పోలీసుల నుండి మామూళ్ళు తీసుకోవడం వల్ల ప్రజాప్రతినిధులు అంటే ప్రజల్లో గౌరవం తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడమే పనిగా పోలీసులు పని చేస్తున్నారని జగదీష్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర మంత్రులకు ఆయా శాఖలపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆ శాఖలపై కనీస అవగాహన లేదు అని ఆయన విమర్శించారు. బి ఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అవినీతికి పాల్పడేందుకు కాంగ్రెస్ నాయకులు యత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులు పెడుతున్న అక్రమ కేసులకు తాము భయపడేది లేదని హెచ్చరించారు. చుండూరు మున్సిపల్ చైర్మన్ ఇంటిని కాంగ్రెస్ నాయకులు కేవలం రాజకీయ కక్షతోనే కూల్చివేశారని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పనులకే కాంగ్రెస్ నాయకులు కొత్త బోర్డులను తగిలించి తామే పనులను పూర్తి చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు. పదేళ్ల బి ఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో రైతాంగానికి విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూసామని కానీ కాంగ్రెస్ పాలనలో మళ్లీ నకిలీ విత్తనాలు, ఎరువుల బెడద పెరిగిపోయిందని అన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కనీస సమీక్షలు కూడా చేయలేని అసమర్ధ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏలుతోందని ఆయన విమర్శించారు. పాలన చేతగాని సీఎం రేవంత్ రెడ్డి కృష్ణ, గోదావరి జలాలను ఆంధ్రకు అప్పజెప్తున్నాడని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న సన్న వడ్ల బోనస్ ఏమైందని, రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయకుండా ప్రభుత్వం దుర్మార్గంగా ప్రవర్తిస్తోందని జగదీశ్ రెడ్డి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, నాయకులు పాల్వాయి స్రవంతి, రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి కోసం బర్కత్‌పల్లి గ్రామస్తుల ఆందోళన



పరిగి. జూలై 3 : కాంగ్రెస్ పాలనలో సాగు, తాగు నీరు కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. బిందెడు నీళ్ల కోసం ఆడబిడ్డలు మైళ్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. తాజాగా వికారాబాద్ జిల్లా పరిగి మండలం బర్కత్‌పల్లి గ్రామంలో తాగు నీరు కోసం గ్రామస్తులు రోడ్డెక్కారు. గత రెండు వారాలుగా తాగునీరు కోసం అవస్థలు పడుతున్నామని ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన చేపట్టారు.అనంతరం పరిగిలోని మండల పరిషత్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. రెండు వారాలుగా పంచాయతీ సెక్రటరీ గ్రామానికి రావడం లేదని, తమ సమస్యని పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## కమలాపూర్‌లో ఆటో డ్రైవర్ దారుణ హత్య



పెద్ద శంకరంపేట : వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన పెద్ద శంకరంపేట మండలం కమలాపూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన తోట సుధాకర్ (45) ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి ఇంటి ఆరుబయట నిద్రించగా గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి తోట సుధాకర్ పై దాడి చేయడంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పోలీసులు గురువారం ఉదయమే సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ అల్లాదుర్గం సీఐ రేణుక పెద్ద శంకరంపేట, అల్లాదుర్గం ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి, శంకర్ ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. పోలీసు జాగిలాలు, క్లూస్ టీంతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య ఇటీవలే మరణించగా ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## ఇంట్లో పేలిన రిఫ్రిజిరేటర్

## సనత్‌నగర్‌లో తప్పిన పెను ప్రమాదం



హైదరాబాద్: సనత్‌నగర్‌లోని రాజరాజేశ్వరి నగర్‌లో పెను ప్రమాదం తప్పింది. ఇంట్లో ఎవరూ లేనిసమయంలో రిఫ్రిజిరేటర్ పేలిపోయింది. గురువారం ఉదయం రాజరాజేశ్వరి నగర్‌కు చెందిన సత్యనారాయణ నివాసంలో భారీ శబ్ధంతో ఫ్రిజ్ పేలింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి సామాను పూర్తిగా దగ్ధమయ్యాయి. అయితే ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది.సమాచారం అందుకున్న హైడ్రా, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరున్నారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులకు సరిపడా ఎరువులు ఇవ్వాలి



హనుమకొండ చౌరస్తా, జూలై 3: రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రైతులు మోసపోయే పరిస్థితి వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం సీజన్ ప్రారంభంలోనే రైతులకు ఎరువులు దొరకపోవడం రైతులు తీవ్ర నిరాశ చెందుతున్నారని వ్యవసాయ శాఖ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఎరువుల విషయం లో చేతులు ఎత్తేయడం ఇందుకు నిదర్శనమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎలాంటి కొరతలు లేకుండా రైతులకు సరిపడా ఎరువులు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.రైతులకు న్యాయం చేస్తామని ఎన్నికల్లో హామీలు ఇచ్చి ప్రభుత్వం విఫలమైందని విమ్శించారు. రైతుకు రుణ మాఫీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన పేరుతో ప్రభుత్వం పాలన సాగించడం మంచిది కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులకు సరిపడా ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుకు ఒక సీజన్‌కి మూడు యూరియా బస్తాలు ఇస్తామని, డీఏపీ కొంటేనే యూరియా ఇస్తామని, లేదా పురుగు మందులు కొంటేనే అని లింక్ పెట్టడం మంచి పద్దతి కాదన్నారు. తక్షణమే ఎలాంటి ఆంక్షలు లేకుండా ఎరువులు ఇవ్వాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## వన దేవతలను దర్శించుకున్న శైలజ రామయ్యర్



ములుగు : వన దేవతలు మేడారం సమ్మక్క, సారలమ్మలను గురువారం రెవెన్యూచ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, అడ్వైజర్ గోవింద హరి దర్శించుకున్నారు. అమ్మవార్ల దర్శనానికి వచ్చిన వారికి కలెక్టర్ దివాకరతో పాటు పూజారులు, దేవదాయ శాఖ ఈవో వీరస్వామిలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అమ్మవార్లకు గిరిజన సంప్రదాయ పద్ధతులను ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మేడారంలోని ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో 2026 జనవరి 28 నుంచి జరిగే అమ్మవార్ల మహా జాతరలో భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన సౌకర్యాలు పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలి




మునుగోడు, జులై 03 : రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, జాబ్ క్యాలెండర్‌ను అమలు చేసి ఉద్యోగాల నోటిఫికేషన్స్ ఇవ్వాలని డీవైఎఫ్ఐ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి అన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి రూ.4 వేలు ఇవ్వాలని, యూత్ డిక్లరేషన్ హామీలను అన్నిటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 4న చలో సెక్రటరియేట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. రేపటి సెక్రటేరియట్ ముట్టడిని నిరుద్యోగ యువత జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మిర్యాల భరత్, మండల అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డుపల్లి నరేశ్, యాసరాని వంశీకృష్ణ, మండల ఉపాధ్యక్షులు యాట శ్రీకాంత్, యాదయ్య పాల్గొన్నారు.

# తుంగభద్ర డ్యాం క్రస్ట్‌గేట్ల ఎత్తివేత

**బళ్లారి(బెంగళూరు):** తుంగభద్ర జలాశయం నుంచి అధికారులు బుధవారం నీటిని విడుదల చేశారు. డ్యాం గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 78.100 టీఎంసీలకు చేరాయి. డ్యాం భద్రత దృష్ట్యా ఈ ఏడాది 80 టీఎంసీలకు మించి నీటిని నిల్వ చేయవద్దని నిపుణులు సూచించడంతో అధికారులు ఆరు క్రస్ట్‌గేట్‌లను తెరిచారు. నదిలోకి 17,635 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం గరిష్ఠ నీటి మట్టం 1633 అడుగులు కాగా, ప్రస్తుతం 1625.20 అడుగుల వరకూ నీరు చేరింది. నీటి పారుదల సలహా మండలి తీర్మానం మేరకు కాలువలకు నీటి విడుదల ప్రక్రియ మంగళవారం నుంచి మొదలైంది. వివిధ సాగునీటి కాలువలకు 1,701 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. డ్యాంలోకి 32,494 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. జలాశయం నీటి నిల్వలు గురువారం ఉదయానికి 80 టీఎంసీలు దాటే అవకాశం ఉండటంతో అధికారులు బుధవారం ఉదయం రెండు క్రస్ట్‌గేట్లను ఎత్తి.. తొలుత 4,680 క్యూసెక్కుల నీటిని నదికి వదిలారు. అనంతరం ఇన్‌ఫ్లో పెరుగుతుండడంతో సాయంత్రానికి నాలుగు గేట్లను రెండడుగుల మేరకు ఎత్తి 9,400 క్యూసెక్కుల నీరు నదికి వదిలారు. ఆ తరువాత మరో రెండు గేట్లను ఎత్తారు. మొత్తంగా



ఆరు క్రస్ట్ గేట్‌ల నుంచి 17,635 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. భద్రతకు ప్రాధాన్యంతుంగభద్ర జలాశయం ఎగువ పరివాహక ప్రాంతంలో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇన్‌ఫ్లో పెరుగుతూ వచ్చింది. గత ఏడాది 19వ క్రస్ట్‌గేట్ కొట్టుకుపోయాక మిగిలిన క్రస్ట్‌గేట్‌ల పరిస్థితిని కేంద్ర జల సంఘం నిపుణులు పరిశీలించారు. డ్యాం భద్రత దృష్ట్యా ఈ ఏడాది నీటి నిల్వలను 80 టీఎంసీలకు పరిమితం చేయాలని సూచించారు. తాజా నిల్వలు, వరదల నేపథ్యంలో డ్యాం అధికారులు ముందు జాగ్రత్తగా నీటిని నదికి వదులుతున్నారు. జలాశయం భద్రతపై గట్టి నిఘా పెట్టారు. సాధారణంగా జలాశయం నుంచి ఆగస్టులో నదికి నీటిని వదిలేవారు. కానీ ఈ ఏడాది క్రస్ట్‌గేట్‌లపై ఒత్తిడి ఉండకూడదని నెలరోజుల ముందే నీటిని వదులుతున్నారు. జలాశయం చరిత్రలో ఇంత ముందస్తుగా నదికి నీరు వదిలిన సందర్భాలు లేవని బోర్డు అధికారులు అంటున్నారు. ఎల్‌బీఎంసీ, ఎల్లెల్సీ, హెచ్చెల్సీ లాంటి ప్రధాన కాలువలకు ఇప్పటి వరకు నీటిని విడుదల చేయలేదు. ఆ కాలువల మరమ్మతుల నేపథ్యంలో తాత్కాలికంగా ఆలస్యం చేస్తున్నారు. ఈ నెల 10 తేదీ నాటికి కాలువలకు చిన్నపాటి మరమ్మతులన్నీ పూర్తి అవుతాయి. దీంతో అప్పటివరకు జలాలను నదికి వదలాల్సిన పరిస్థితి ఏర్పడింది. 10వ తేదీ నుంచి హెచ్చెల్సీతో పాటు ఎల్లెల్సీకి కర్ణాటక వాటా నీటిని వదలాలని నిర్ణయించారు.

# భారీ వర్షాలకు విరిగిపడ్డ కొండచరియలు



**ఉత్తరాఖండ్** జిల్లాలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ వర్షాల కారణంగా ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి సోన్‌ప్రయాగ్ మార్గంలో కొండచరియలు విరిగిపడటంతో దాదాపు 40 మంది కేదార్‌నాథ్ యాత్రికులు చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం అక్కడికి చేరుకొని వారిని రక్షించింది. బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా కొండచరియలు విరిగిపడినట్లు అధికారులు తెలిపారు. కేదార్‌నాథ్ యాత్ర మార్గంలో కీలకమైన సోన్‌ప్రయాగ్ సమీపంలో కొండచరియలు విరిగిపడ్డట్లు చెప్పారు. అదే సమయంలో కేదార్‌నాథ్ దామ్ నుంచి తిరిగి వస్తున్న దాదాపు 40 మంది యాత్రికులు అక్కడ చిక్కుకుపోయినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. అక్కడ చిక్కుకుపోయిన యాత్రికులను రక్షించినట్లు వివరించారు. బద్రినాథ్, యమునోత్రికి వెళ్లే రహదారులు తీవ్రంగా ప్రభావితమైనట్లు అధికారులు తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సిలైబ్యాండ్ %-% ఓజ్రి మధ్య రహదారిలో కొంత భాగం కొట్టుకుపోయినట్లు చెప్పారు. దీంతో రవాణా పూర్తిగా నిలిచిపోయినట్లు చెప్పారు. అత్యవసర సేవలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. అగ్రఖాల్, చంబా, జఖింధర్, దుఘమందర్‌తో సహా వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

# మామను పెళ్లాడేందుకు



**పాట్నా:** పెళ్లైన కొన్ని రోజుల్లోనే భర్తను భార్య హత్య చేయించింది. మేనమామను పెళ్లి చేసుకోవాలని భావించిన ఆ మహిళ, భర్తను చంపేందుకు అతడితో కలిసి ప్లాన్ చేసింది. దర్యాప్తు చేసిన పోలీసులు హంతకులతోపాటు ఆమెను అరెస్ట్ చేశారు. మేఘాలయ హనీమూన్ హత్యను తలపించిన ఈ కేసుపై మరింతగా దర్యాప్తు చేస్తున్నారు. బీహార్‌లోని ఔరంగాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బార్వాన్ గ్రామానికి చెందిన 25 ఏళ్ల ప్రియాంషుతో 20 ఏళ్ల గుంజా దేవికి 45 రోజుల కిందట పెళ్లి జరిగింది. కాగా, మేనమామ అయిన 55 ఏళ్ల జీవన్ సింగ్, గుంజా దేవి మధ్య సంబంధం ఉన్నది. వీరిద్దరూ పెళ్లి చేసుకోవాలని భావించారు. అయితే గుంజా దేవి కుటుంబం ఒప్పుకోలేదు. నెలన్నర కిందట ప్రియాంషుతో బలవంతంగా ఆమెకు పెళ్లి చేశారు. ఈ నేపథ్యంలో పెళ్లైన కొన్ని రోజులకే భర్తను చంపేందుకు గుంజా దేవి, ఆమె మేనమామ జీవన్ సింగ్ కలిసి ప్లాన్ వేశారు. మరోవైపు జూన్ 25న ప్రియాంషు తన సోదరి ఊరికి వెళ్లాడు. రైలులో తిరుగుప్రయాణమై నవీ నగర్ స్టేషన్‌కు చేరుకున్నాడు. తనను పికప్ చేసుకునేందుకు బైక్‌పై ఎవరినైనా పంపాలని భార్య గుంజా దేవికి ఫోన్ చేశాడు. రైల్వే స్టేషన్ నుంచి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో ఇద్దరు వ్యక్తులు ప్రియాంషును కాల్చి చంపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, భర్త హత్య తర్వాత గుంజా దేవి ఆ గ్రామం నుంచి పారిపోయేందుకు ప్రయత్నించింది. ఆమెపై అనుమానించిన అత్తింటి వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు గుంజా దేవిని అదుపులోకి తీసుకున్నారు. ఆమె మొబైల్‌ఫోన్ కాల్ డేటాను పరిశీలించారు. మేనమామ జీవన్ సింగ్‌తో నిరంతరం ఆమె మాట్లాడినట్లు తెలుసుకున్నారు. మరోవైపు మేనమామ కాల్ డేటా పరిశీలించగా కాల్పులు జరిపిన వ్యక్తులతో అతడు టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తులో తెలిసింది. దీంతో గుంజా దేవి, హంతకులైన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. పరారీలో ఉన్న జీవన్ సింగ్ అరెస్ట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. కాగా, సంచలనం రేపిన మేఘాలయ హనీమూన్ హత్యను తలపించిన ఈ కేసు దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.

# ఆర్కే బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ మంత్రి దుర్గేష్ ఏమన్నారంటే

**విశాఖపట్నం, జులై 3:** రుషికొండ బీచ్‌ను మంత్రి కందుల దుర్గేష్ భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈరోజు (గురువారం) సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అన్ని విధాలుగా ఉన్నతమైన స్థానంగా విశాఖ గుర్తింపు పొందిందని వెల్లడించారు. రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ రావడం అనేది అంత సామాన్యమైన విషయం కాదన్నారు. ఈ బ్లూ ఫ్లాగ్ గుర్తింపు కలకాలం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ బీచ్ పరిశుభ్రత అనేది రాజకీయ నాయకులు, అధికారులపైనే కాకుండా స్థానికంగా ఉండే ప్రజలపైన కూడా ఉందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన బ్లూ ఫ్లాగ్ గుర్తింపుపై కొన్ని ఇబ్బందులు వచ్చాయని విమర్శించారు. ఇప్పటికే పరిశుభ్రతపై 24 లక్షల రూపాయలు ఖర్చు చేయడానికి నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతం బీచ్ కాకుండా రాష్ట్రంలో మరో బీచ్‌కు బ్లూ ఫ్లాగ్



గుర్తింపు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పాండిచ్చేరి ప్రభుత్వంతో మాట్లాడి క్రూజ్‌ను మళ్ళీ తీసుకురావడం జరిగిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు .రుషికొండ బీచ్ ప్రత్యేకమైంది: ఎమ్మెల్యే గంటాగత సంవత్సరం కాలంగా రాష్ట్రంలో ఒక పక్క సంక్షేమం, మరో పక్క అభివృద్ధి పాలన సాగిస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కొనియాడారు. రాష్ట్రంలోనే బ్లూ ఫ్లాగ్ గుర్తుం పున్న ఏకైక బీచ్ రుషికొండ బీచ్ అని తెలిపారు. ఫైనాన్షియల్ క్యాపిటల్‌గా వైజాగ్ అభివృద్ధి చెందుతుందన్నారు. మొన్ననే టీసీఎస్ వచ్చిందని.. గూగుల్ కూడా దాదాపు రావడానికి ఖాయమైందన్నారు. అత్యధికంగా పర్యాటకులు సందర్శించే ప్రాంతంగా రుషికొండ బీచ్ ప్రత్యేకమైనదని అని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# తిట్టినందుకు తల్లీకొడుకుల గొంతు కోసి చంపిన పనిమనిషి

**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని లాజ్‌పత్ నగర్‌లో దారుణమైన మర్డర్ జరిగింది. ఇంట్లో పనిచేసే వ్యక్తి.. యజమానురాలితో పాటు ఆమె కుమారుడిని హత్య చేశాడు. ఈ ఘటన బుధవారం సాయంత్రం జరిగింది. 42 ఏళ్ల రుచికా సివాని, ఆమె కుమారుడు 14 ఏళ్ల క్రిష్‌ను గొంతు కోసి చంపాడు. పని మనిషిపై అరిచినందుకు అతను ఇద్దర్నీ హత్య చేసినట్లు తెలుస్తోంది. రుచిక భర్త కుల్దీప్ సవానీ రాత్రి 9.30కు ఇంటికి వెళ్లాడు. ఇంటి తలుపు మూసి ఉండడంతో భార్యను పిలిచాడు. కానీ ఎంత సేపటికి రెస్పాన్స్ రాకపోవడంతో అతనికి అనుమానం వచ్చింది. గేటుతో పాటు మెట్ల వద్ద రక్తపు చుక్కలు కనిపించాయి. దీంతో అలర్ట్ అయిన కుల్దీప్.. పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు. భార్య, కుమారుడు మిస్సైనట్లు పేర్కొన్నాడు. ఇంటికి వచ్చిన పోలీసులు తలుపును పగలగొట్టారు. తన మంచం పక్కన రుచిక శవంలా పడి ఉన్నది. షర్ట్‌తో పాటు ఆమె



తల వద్ద రకప్తు మరకలు ఉన్నాయి. పదో తరగతి చదువుతున్న క్రిష్.. బాత్రూమ్ ఫ్లోర్‌లో రక్తపు మడుగులో ఉన్నాడు. లాజ్‌పత్ నగర్‌లోని రుచికకు గార్మెంట్ షాపు ఉన్నది. ఈ కేసులో డ్రైవర్‌గా, హెల్పర్‌గా పనిచేస్తున్న ముకేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సిటీ నుంచి తప్పించుకుంటున్న సమయంలో అతన్ని పట్టుకున్నారు. తనను తిట్టడం వల్లే రుచిక, ఆమె కొడుకును చంపినట్లు ముకేశ్ అంగీకరించాడు. అసలు కారణం ఏంటో తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుడు 24 ఏళ్ల ముకేశ్ స్వంత రాష్ట్రం బీహార్. ఢిల్లీలోని అమర్ కాలనీలో అతను ఉంటున్నాడు. మృతదేహాలను పోస్టుమార్టమ్ కోసం పంపారు. ఫోరెన్సిక్ బృందాలు రంగంలోకి దిగాయి. సమీపంలోని సీసీటీవీ ఫూటేజ్‌ను పరిశీలిస్తున్నారు.

## ఈ 5న సహకార మంత్రిత్వ శాఖ విజయాలపై
# ఎంజీయూలో జాతీయ సెమినార్



**రామగిరి, జులై 03 :** అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 5వ తేదీన సహకార మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం సాధించిన విజయాలపై నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో జాతీయ సెమినార్ జరునుంది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ సహకారంతో ఒకరోజు జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు సెమినార్ చైర్మన్, వర్సిటీ కామర్స్ విభాగం ప్రొఫెసర్ ఆకుల రవి గురువారం తెలిపారు. సెమినార్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ జాతీయ సెమినార్‌లో కోఆపరేటివ్ వ్యవస్థ పునరుద్ధరణకు భారత ప్రభుత్వం తీసుకున్న 60 విప్లవాత్మక చర్యలు, గత నాలుగేళ్లలో సహకార వ్యవస్థలో సంస్కరణలు, రైతు ఉత్పత్తి సంస్థలు, మహిళా సాధికారత, సహకార వ్యవస్థ ద్వారా ఉపాధి అవకాశాలపై చర్చించనున్నారు. ఈ సెమినార్‌కు చైర్మన్‌గా కామర్స్ ప్రొఫెసర్ ఆకుల రవి, డైరెక్టర్‌గా ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి వ్యవహరించనున్నారు.

# బైక్ ట్యాక్సీ సేవలకు కేంద్రం ఓకే

**బెంగళూరు:** బెంగళూరు మహానగరంలో ట్రాఫిక్ అంటేనే ఒక పెద్ద చర్చ. ఆఫీసువేళల్లో రావాలన్నా పోవాలన్నా ఎంతసమయం పడుతుందో చెప్పలేని పరిస్థితి. ప్రజారవాణాలో బీఎంటీసీ బస్సులు, మెట్రోతోపాటు ఆటోలు, క్యాబ్ వంటి సదుపాయాలు ఉన్నాయి. ఆటో, క్యాబ్ చార్జీలతో పోలిస్తే తక్కువ ధరకే బైక్‌ట్యాక్సీ సేవలు అందుబాటులో ఉన్నాయి. సొంత బైక్‌లపై సర్వీసు ఇస్తున్నారని, తాము పలు ట్యాక్స్‌లు చెల్లిస్తున్నామంటూ బైక్ ట్యాక్సీల వల్ల తమ ఉపాధి కోల్పోతోందంటూ పలు ఆటో సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. సొంత ద్విచక్ర వాహనాలను రవాణా వాహనాలుగా ఎలా అనుమతిస్తారని ఇది కేంద్రప్రభుత్వ మార్గదర్శకాలకు వ్యతిరేకమని హైకోర్టు సూచించడంతో జూన్ 16న రాష్ట్రపభ్రుత్వ బైక్ ట్యాక్సీ సేవలను రద్దు చేసింది. కాగా హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం తీర్పును సవాల్ చేస్తూ ఫుల్‌బెంచ్‌ను బైక్‌సేవల సంస్థలు ఆశ్రయించాయి.- ఈ నేపథ్యంలో బైక్ ట్యాక్సీ యాప్ సేవలందిస్తున్న ర్యాపిడో, ర్యాపిడో తదితర సంస్థలు అందుకు




నిబంధనలు ఉంటే వాటిని పాటిస్తామంటూ తమ అభ్యంతరం వ్యక్తం చేశాయి. బైక్ ట్యాక్సీ సేవలు బెంగళూరుతోపాటు మైసూరు, మండ్య, దావణగెరె, రామనగర తదితర నగరాలలో ఉన్నాయి. బైక్ ట్యాక్సీసేవలలో అత్యధికంగా యువత ఉన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో తమ ఉపాధి కోల్పోతుందని పలుమార్లు నిరసన తెలిపారు. 2021లో ప్రారంభమైన ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీసేవలను మహిళల సురక్షత, చట్టాల లోపాల నేపథ్యంలో 2024లో రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించుకుంది. కాగా కేంద్రప్రభుత్వ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ మంగళవారం పలు మార్గదర్శకాలు చేసింది. ప్రైవేట్ బైక్‌లను ప్రయాణీకుల సంచారానికి ఉపయోగించాలంటే అగ్రిగేటర్‌లు రాష్ట్రప్రభుత్వాల అనుమతి పొందాల్సి ఉంటుంది. దీంతో ట్రాఫిక్ రద్దీ, కాలుష్య నియంత్రణ, ధర నిర్ణయం, స్థానికులకు రవాణా సదుపాయ అవకాశాలు ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వాలు మోటారు వాహనాల సెక్షన్ 67 సబ్ సెక్షన్ (3) కింద అగ్రిగేటర్‌లకు ప్రైవేట్ వాహనాలకు ప్రయాణీకుల సంచారానికి అవకాశం ఉందని పేర్కొంది. ఇందుకుగాను అగ్రిగేటర్‌ల నుంచి రోజువారీ, వారపు, పదిహేను రోజులకోసారి ట్యాక్స్ పన్ను విధించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనే ఉత్కంఠ నెలకొంది.

# సింగరేణి వాసులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి.



**సైదాబాద్, జూలై 3 :** ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణికాలనీ వివాదస్పద స్థలంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న గుడిసెవాసులందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ గురువారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సైదాబాద్ మండల పరిధిలోని ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణికాలనీ సర్వేనెంబర్ 65 నుంచి 77 వరకు, 133 పార్ట్‌లోని 25 ఎకరాల స్థలంలో గుడిసెల్లో ఉండే వారందరికీ పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. జిల్లాల నుంచి వలస వచ్చిన పేదలు గుడిసెలు వేసుకొని అందులో జీవిస్తున్న వారందరికీ ఆధార్, ఓటర్, రేషన్ కార్డులు ఇచ్చి, స్థానికంగా గుడిసెల్లో సీసీ రోడ్లు, కరెంట్ వంటి సౌకర్యాలు కల్పించిన అధికారులు పట్టా సర్టిఫికెట్లు కూడా ఇవ్వాలని కోరారు. డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి గుడిసెవాసులకు ఇస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

# గాజాపై ఐడీఎఫ్ భీకర దాడులు 82 మంది పాలస్తీనియన్లు మృతి

**గాజా** హమాస్ అంతమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడుతున్నాయి. ఐడీఎఫ్ జరుపుతున్న ఈ దాడుల్లో అనేక మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా గాజా పై ఇజ్రాయెల్ దళాలు గత రాత్రి వరుస వైమానికి దాడులకు పాల్పడ్డారు. పలు చోట్ల కాల్పులు జరిపారు. ఈ దాడుల్లో దాదాపు 82 మంది పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. అందులో 38 మంది మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్న వారే. ఇక అనేక మంది గాయపడినట్లు పేర్కొంది. గాయపడ్డ వారు ప్రస్తుతం ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించింది. గాజాలో 58 వేలు దాటిన మృతుల సంఖ్యఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం అక్టోబర్ 2023లో ప్రారంభమైన విషయం తెలిసిందే. హమాస్ ఇజ్రాయెల్‌లోని అనేక ప్రాంతాలపై దాడి చేసింది. ఈ దాడుల్లో 1200 మందికిపైగా ఇజ్రాయెల్ పౌరులు మరణించారు. ఆ తర్వాత ఇజ్రాయెల్ ప్రతీకారంలో ఇప్పటివరకు 58 వేలకుపైగా పాలస్తీనియన్లు మరణించారు. గాజాలో పెద్ద సంఖ్యలో జనాభా నిరాశ్రయులయ్యారు. వేలాది మంది ఆకలి బాధలను ఎదుర్కొంటున్నారగాజాలో 60 రోజుల కాల్పుల విరమణ :ట్రంప్ గాజా అంశంలో తమ ప్రతినిధులు ఇజ్రాయెల్‌తో సుదీర్ఘ చర్చలు



చేపట్టారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపిన విషయం తెలిసిందే. గాజాలో 60 రోజుల కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించిందని, ఆ సమయంలో అన్ని పార్టీలతో కలిసి యుద్ధాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తామన్నారు. శాంతి ఒప్పందం కోసం ఖతార్, ఈజిప్ట్ తీవ్రంగా ప్రయత్నించాయని, వాళ్లే దీనికి సంబంధించిన తుది ప్రతిపాదన చేస్తారన్నారు. మిడిల్‌ఈస్ట్ మంచి కోసం హమాస్ ఆ ఒప్పందాన్ని అంగీకరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. అయితే, గాజాపై యుద్ధాన్ని పూర్తిగా ఆపేస్తామంటేనే ఒప్పందాన్ని అంగీకరిస్తామని హమాస్ సంస్థ తెలిపింది. హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం : ఇజ్రాయెల్ ప్రధాని గాజా(లో 60 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేందుకు ఇజ్రాయెల్ అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ట్రంప్ ప్రకటన వేళ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేస్తామని వ్యాఖ్యానించారు. 'హమాస్ ఉండదు.. హమస్థాన్ ఉండదు. ఆ సంస్థను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం' అని వ్యాఖ్యానించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పరిశ్రమల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిట్ జరగాలి

పారిశ్రామిక వాడల్లో ప్రమాదాలు కలవరపెడుతున్నాయి. ఇది ఒక్క పాశమైలారం గురించే కాదు... దేశమంతా ఇదే దుస్థితి నెలకొంది. ప్రధానంగా ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేస్తున్న ప్రభుత్వం, అధికారులు వ్యవహారం సద్దుమణిగాక పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ప్రమాదాల్లో ఎంతమంది మరణించారో కూడా లెక్కలు తెలియడం లేదు. సరికదా తెలుసుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి నిత్యం వల్లెవేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా భారీ పరిశ్రమలన్నింటిలో రెగ్యులర్‌గా సేఫ్టీ ఆడిట్ చేయించాలి. పని పరిస్థితులను మెరుగుపరచాలి. పారిశ్రామిక ప్రమాదాలు తరచూ జరిగే పారిశ్రామిక వాడలు ఉన్న ప్రాంతాల్లో వంద పడకల బర్న్ వార్డులతో కూడిన ఆసుపత్రులు నిర్మించాలి. ప్రతి నెలా అన్ని పరిశ్రమల్లోనూ తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అనుసరించేలా ఒత్తిడి తేవాలి. ఇప్పటికే పాశమైలారంనకు సంబంధించి అనేకమంది బాధితులు ఆస్పత్రి ముందు వచ్చి రోదిస్తున్నా..స్పందించడం లేదు. మావారు ఏమయ్యారన్న ప్రశ్నలకు సమాశానం రావడం లేదు. ప్రమాదం జరిగిన సోమవారం నాడు పరిశ్రమలోకి ఎంతమంది వెళ్లారనడానికి సరైన లెక్కలు లేవు. దీనికి కూడా కారణం ఉంది. మనుషులతో పాటు, రికార్డులు కూడా బుగ్గికావడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద పారిశ్రామిక ప్రమాదంగా సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ దుర్ఘటన నిలిచిపోయింది. ఇప్పటికి 40 మంది కార్మికులు మరణించగా, మరో 37 మంది తీవ్రంగా



గాయపడినట్టు గుర్తించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న 147 మందిలో మిగిలిన వారి కోసం రెండు రోజులుగా గాలింపు కొనసాగుతూనే ఉంది. కొందరి గుర్తింపు భారంగా మారింది. డిఎన్ఎ టెస్టులు కూడా కష్టంగానే మారాయి. బూడిదకుప్పల నుంచి డిఎన్ఎ టెస్టు చేయడం సాధ్యం కావడం లేదని సమాచారం. ఇకపోతే ఉద్యోగానికి వెళ్లిన వారెంతమంది అన్నది ప్రాథమికంగా తేల్చాలి. అప్పుడే ఎంతమంది చనిపోయారన్నది తెలుస్తుంది. ఎందుకంటే నవ్వుతూ ఉద్యోగానికి వెళ్లిన కార్మికులు బూడిద కుప్పలుగా మారారు. డిఎన్ఎ ఆధారంగా వారి అవశేషాలను గుర్తించాల్సిన దుస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే తమవారు ఏరీ అని అడిగే వారి కుటుంబాలకు సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో ప్రభుత్వం, అధికారులు, సంస్థ ప్రతినిధులు ఉన్నారు. కార్మికుల భద్రతను గాలికి వదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే హైదరాబాద్ శివారు ఔషధ పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంగా చెప్పుకోవాలి. హైదరాబాద్ శివారులోని పరిశ్రమల్లోనే గత రెండు మూడు నెలల్లో నాలుగైదు ప్రమాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ కూడా అందుకు మినహాయింపు ఏమీ కాదు. విశాఖలో 2020 నాటి ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం 12 మంది కార్మికులను బలిగొంటే, చుట్టుపక్కల ప్రాంతాలన్నింటినీ విషతుల్యంగా మార్చి, వందలమందిని ఆసుపత్రుల పాలు చేసింది. ఆ తరువాత అచ్యుతాపురం సెజ్‌లో 2022 జూన్, ఆగస్టులో 500 మందికిపైగా మహిళలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ ప్రమాదంపై నివేదిక అమలు మాట అటుంచి వెలుగుచూసిన పాపాన పోలేదు. గత ఏడాది అచ్యుతాపురం సెజ్ ఎసెన్షియా ఫార్మాలోనే 17 మంది మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఈ ఏడాది ఆరు నెలల్లోనే అనకాపల్లి జిల్లాలో జరిగిన 11 ప్రమాదాల్లో ఐదుగురు మరణించగా, ఎనిమిదిమంది తీవ్ర గాయాలతో మంచంపట్టారు. పరవాడ ఫార్మాసిటీలో గత ఏడాది విషవాయువుల లీకేజిసహా పలు ప్రమాదాల్లో 10 మంది మరణించగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాలకు తెగించి ప్రాణాంతక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలవకుండా, లాభం కోసం భద్రతను గాలికొదిలేసి ప్రాణాలను బలిగొంటున్న పరిశ్రమల అధిపతుల పక్షాన కేంద్ర, రాష్ట్ర పాలకులు నిలవడం మరింత విషాదం. దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రమాదాల్లో రోజూ కనీసం ముగ్గురు కార్మికులు మరణిస్తున్నారు. తనిఖీలను తగ్గించి, స్వీయ ధ్రువీకరణలను అనుమతించడం ద్వారా భద్రతాపరమైన నియంత్రణలను బలహీనపరచడమే భారీ ప్రమాదాలకు కారణమన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ హెచ్చరికలను ఇప్పటికైనా గుర్తించి, కఠిన చర్యలకు ఉపక్రమించాలి. యాజమాన్యాలు అత్యాశతో రసాయన, ఔషధ పరిశ్రమలుసహా వివిధ పరిశ్రమల్లో అత్యంత కీలకమైన స్థానాల్లో అతి తక్కువ వేతనాలకు పనిచేసే తగిన నైపుణ్యం, విద్యార్హత లేని వారిని, ఇతర రాష్ట్రాల వారిని కాంట్రాక్ట్, డైలీవేజ్ ప్రాతిపదికన నియమిస్తున్నాయి. కాలం చెల్లిన రియాక్టర్లు, యంత్రాలను వినియోగించడం తోపాటు వాటికి దగ్గరగా వెల్డింగ్, షోల్డరింగ్ చేయడం, యంత్రాలు, వాల్వులపై పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బందికి భద్రతాపరమైన పరికరాలు, తగిన శిక్షణ ఇవ్వకపోవడం, భద్రతా తనిఖీలు జరగకపోవడం పలు రసాయనాలను దగ్గరగా నిల్వచేయడం తదితర కారణాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలు నివేదికలు ఘోషిస్తున్నాయి. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేసి, తమకు జరిగిన అన్యాయాన్ని,యాజమాన్యా ల దుర్మార్గాన్ని ప్రశ్నించలేని స్థితికి కార్మికులను నెట్టేసిన తీరు పాలకుల నిరంకుశ విధానాలకు నిదర్శనం గా చూడాలి. కార్పొరేట్లకు కొమ్ముకాయడం మాని, సేఫ్టీ వర్క్ లాంటి కార్మిక అనుకూల నినాదాలను తీసుకోవడం తక్షణ అవసరం. కార్మికుల సంక్షేమం ద్వారానే సంస్థలు బలపడాలి తప్ప, కార్మికులను పొట్టన పెట్టుకుని ముందుకు సాగాలన్న విధానాలకు పాతరేయాలి. ముందుగా తెలంగాణ, ఎపిల్లో ఉన్న పారిశ్రామిక వాడల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిటింగ్ చేపట్టాలి. ఆయా పరిశ్రమల్లో నాణ్యతాపరమైన, భద్రతాపరమైన ఏర్పాట్లు ఉన్నాయా లేదా అన్నది విశ్లేషించాలి. అప్పుడే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయగలం.

# అమెరికా ఆంక్షలపై అధ్యయనం

- **లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నాం**
- **వాషింగ్టన్ మీడియా సమావేశంలో జైశంకర్**

**వాషింగ్టన్,జూలై3:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్నుతో 'ఆర్థిక బంకర్ బస్టర్' జారవిడుస్తామంటూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ వాషింగ్టన్‌లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అమెరికా కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపనుండటంతో వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. భారత్ దౌత్య కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు ఆ బిల్లుకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. 'మా ఆందోళనలు, ఇంధన భద్రత ప్రయోజనాలను ఆయనకు తెలియజేసినట్లే భావిస్తున్నా. ఇక అవసరమైతే ఆ సమస్య వచ్చినప్పుడు ఎదుర్కోవాలని పేర్కొన్నారు. క్వాడ్ సమావేశంలో



పాల్గొనడానికి నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వాషింగ్టన్‌కు వెళ్లిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ,తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నామని ఆయన పేర్కొన్నారు. ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం పరిస్థితిని మరింత జఠిలం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి అమెరికా చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్ను విధించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఈ బిల్లును ప్రస్తావించే సమయంలో సెనెటర్ లిండ్సే గ్రాహం భారత్, చైనా పేర్లను ముఖ్యంగా ప్రస్తావించడం గమనార్హం. ఉక్రెయిన్‌తో చర్చలకు రష్యాను ఒప్పించేందుకు ఓ ఆయుధం వలే ఈ బిల్లును వాడాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇది మన ఔషధాలు, వస్త్రాలు వంటి ఎగుమతులపై ప్రభావం చూపుతుంది. ఇక, ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే దేశాల కోసం లిండ్సే మరో ఒప్పందాన్ని ప్రతిపాదించ నున్నట్లు తెలుస్తోంది. మరో 48 గంటల్లో భారత్– అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్ ఓ కొలిక్కి వస్తుందన్న వేళ జైశంకర్ వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

# నైరుతి ముఖం చాటేయడంతో ఆందోళన

- **రాయలసీమలో వేరుశనగాకు కష్టకాలం**

**విజయవాడ,జూలై3:** మరోమారు ఖరీఫ్‌పై నైరుతి తీవ్ర ప్రభావం చూపింది. పలు జిల్లాల్లో ఇప్పటికీ చినుకు జాడ లేదు. దీంతో పంటలు ఆలస్యం కవాడంతో పాటు, పలు జిల్లాల్లో వేసిన విత్తనాలు వట్టిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఎప్పటి కంటే కాస్తంత ముందుగా మే 26, 27 తేదీల్లో రాష్ట్రాన్ని పలకరించాయి. దీంతో వానలు పడతాయని, ఖరీఫ్ పంటల సాగుపై రైతుల్లో ఆశలు చిగురించాయి. అంతలోనే రుతుపవనాలు సుదీర్ఘకాలం ముఖంచాటేయడంతో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. తిరిగి వారం రోజులుగా రుతుపవనాల్లో కదలిక రావడంతోపాటు అల్పపీడనం, ఉపరితల ఆవర్తనాల వలన కొద్దిపాటి వానలు కురుస్తున్నాయి. కాగా రుతుపవనాల ఆగమనంతో సీజన్ మొదటి నెల జూన్లో సాధారణ వర్షం పడటం మామూలే. కానీ వర్షాలు పడకపోవడంతో పాటు, ఉష్ణోగ్రతలు పెరగడంతో పంటలు వేసుకునే వారికి ప్రతికూల వాతావరణం ఏర్పడింది. దీంతో ఎపిలో8 జిల్లాల్లో తీవ్ర వర్షాభావం నెలకొంది. తెలంగాణలోనూ ఉత్తర, దక్షిణ జిల్లాల్లో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. రాయలసీమలో వేరుశనగ రైతులు వానల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం అరకొరగా సబ్సిడీపై అందిస్తున్న విత్తనాల పంపిణీ మందకొడిగా సాగుతోంది. ఇతర మెట్ట పంటల సేద్యం సైతం నెమ్మదిగానే కొనసాగుతోంది. ఈ మారు ఖరీఫ్ ప్రారంభంలోనే రాష్ట్రాన్ని వర్షాభావం వెంటాడుతోంది. జూన్ మాసంలో ఎనిమిది జిల్లాల్లో సాధారణస్థాయి కంటే తక్కువ వర్షం నమోదైంది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, దక్షిణాంధ్రలో పల్నాడు, నెల్లూరు,





అల్లూరి, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, నంద్యాల సగటు లెక్కల ప్రకారం వర్షాభావానికి దగ్గరగా ఉన్నాయి. రాష్ట్రంలో సగటున సాధారణ వర్షం కురిసినట్లు కనిపిస్తో ంది. మొత్తం 26 జిల్లాలుండగా ఎనిమిది జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. అత్యల్పంగా అన్నమయ్య జిల్లాలో 54.69 శాతం తక్కువ వర్షం పడింది. రాయలసీమలో అనంతపురం, కర్నూలు, నంద్యాల మినహా తతిమ్మా జిల్లాల్లో వర్షాభావం నెలకొంది. ఆదిలోనే వర్షాభావం ఎదురుకావడంతో ఆయా ప్రాంతాల్లో పంటల సేద్యం దాదాపుగానిలిచిపోయింది. సాధారణం కంటే ఎక్కువ వర్షం తొమ్మిది జిల్లాల్లో కురిసింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఏలూరు జిల్లాలో 70.72 శాతం ఎక్కువ వర్షం నమోదైంది.

# సెక్యులర్, సోషలిస్టు పదాలపై రాద్ధాంతం

రాజ్యాంగ పీఠికలో సోషలిజం (సామ్యవాదం), సెక్యులరిజం (లౌకికవాదం) పదాలను చేర్చడం మరో సిద్ధాంతపరమైన సంఘర్షణకు తెరలేపింది. 1976 లో 42వ సవరణ సందర్భంగా ఈ రెండు పదాలు పీఠికలో చేర్చబడ్డాయి. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ ప్రయోజనాల గురించి చర్చించడం విలువైనది కాగా, ఈ పరిశీలన సమయం, స్వరం గణతంత్ర రాజ్య ఆధారభూతమైన నైతిక విలువలను పునఃపరిశీలన చేయడానికి పెద్ద ప్రయత్నం జరుగుతున్నట్టు స్పష్టమవుతోంది. రాజ్యాంగంలో ఉన్న లౌకికవాదం, సోషలిస్టు పదాలపై పునరాలోచించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే పిలుపునిచ్చారు. మొదట ఆమోదించిన రాజ్యాంగంలో ఈ పదాలు లేవని ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ ప్రోద్భలంతో ఇవి చేర్చారని ఆయన విమర్శించారు. వాస్తవానికి ఇందిరా గాంధీ రాజ్యాంగ పీఠికలో ఈ పదాలను చేర్చడం ద్వారా తన విశ్వసనీయతను చాటుకునే ప్రయత్నం చేశారు.అయితే రాజ్యాంగ వ్యవస్థ మౌలిక ఉపదేశంలో లౌకికవాదం, సోషలిజాలకు సంబంధించిన వాటిని మార్చడానికి వీల్లేదని కేశవానంద భారతి కేరళ రాష్ట్రం మధ్య సాగిన వివాదంపై వచ్చిన తీర్పులో వివరించినట్టు సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. ఆ తరువాత 1994లో ఎస్.ఆర్ బొమ్మయ్ కేంద్ర ప్రభుత్వం మధ్య తలెత్తిన వివాదంలో కూడా లౌకికవాదం రాజ్యాంగ మౌలిక అంశమని, రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంట్ దానిని మార్చటానికి వీల్లేకుండా చేసిందని సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పు చెప్పింది. రాజ్యాంగం అవతరించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగం నుంచి సెక్యులర్, సోషలిస్టు పదాలను తీసివేయాలని సుప్రీం కోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. వీటిపై సుదీర్ఘకాలం విచారణ జరిగింది.చివరకు 2024 నవంబరు 25న ఆ కేసులన్నీ కొట్టివేస్తూ సుప్రీం తీర్పు ఇచ్చింది. ఆ పదాలు రాజ్యాంగబద్ధమే అని స్పష్టం చేసింది. ఈ విధంగా తీర్పులు వచ్చినా ఆర్ఎస్ఎస్, సంఘ్‌పరివార్ వర్గాలు సెక్యులరిజం, సోషలిజం పదాలపై అనవసర రాద్ధాంతాన్ని సాగిస్తున్నారు. ఈ పదాలపై సమీక్ష చేయాలని హోసబలే పిలుపునివ్వడం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులను బేఖాతరు చేయడమే. అధికారం తమ చేతిలో ఉందికదా ఏదైనా చేయవచ్చునన్న ధీమా కమలనాథుల్లో పేరుకుపోయింది. చివరికి ఆ పదాలను తొలగించినా ఆశ్చర్యపోనక్కరలేదు. విభజన వాదాలతో పబ్బం గడుపుకుంటున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రోజురోజుకీ అనేక సవాళ్లు పెరుగుతున్నాయి. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక, మణిపూర్ వంటి తీవ్ర సంఘర్షణలను నివారించలేక ప్రజల దృష్టిని మళ్లించడానికి అనేక ఎత్తుగడలు పన్నుతున్నారు.అందులో భాగంగానే ఎమర్జెన్సీ 50 ఏళ్ల సంఘటనను సాకుగా పెట్టుకుని ఊరూవాడా సభలు, చర్చలు పెట్టి కాంగ్రెస్ వంటి ప్రతిపక్షాలపై విషం చిమ్మేలా ప్రచారం చేస్తున్నారు. అందులో రాజ్యాంగ పీఠికలోని సెక్యులర్, సోషలిస్టు పదాలపై సమీక్ష జరగాలన్న వివాదాన్ని ప్రముఖంగా తెరపైకి తెస్తున్నారు. సెక్యులరిజం (సామ్యవాదం) అన్నది మన భారతీయ సంస్కృతిలో పాతుకుపోయింది. విధాన రూపకల్పనలోను, పరిపాలనలోను మార్గదర్శక సూత్రంగా పనిచేస్తోంది. ఈ మౌలిక సూత్రాలను ప్రశ్నించడమంటే భారతదేశాన్ని సమగ్రంగా కలిపి ఉంచే విభిన్న సామాజిక వస్త్రమనే సున్నితమైన సమతుల్యతను చెడగొట్టడమే. రాజ్యాంగ పీఠికలో సోషలిజం అనే పదాన్ని చేర్చడం సమస్యాత్మకమే. ఎందుకంటే సాంకేతికంగా సోషలిస్ట్ వ్యతిరేక పార్టీలను ఇది నిషేధిస్తుంది. కానీ అప్పుడు సోషలిస్టు వ్యతిరేక ఆర్థిక సరళీకరణ విధానాల రూపకల్పనకు కానీ, అమలుకు కానీ ఈ పీఠిక సెక్యులర్, సోషలిస్టు పదాలు ఎలాంటి సమస్యను తీసుకురాలేదు.అందువల్ల ఈ రెండు పదాలపై సంఘ్ పరివార్ విరక్తి చెందడం అర్థం లేని విషయం. ఇటువంటి సైద్ధాంతిక ప్రయత్నాల ప్రమాదం దేశం నిత్యం ఎదుర్కొంటున్న వాస్తవమైన, ప్రత్యక్షమైన సమస్యలపై దృష్టిని కేంద్రీకరించనీయకుండా ఆటంకం కలిగిస్తుంది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, వ్యవసాయ సంక్షోభం, ప్రజారోగ్య భద్రత లోపం, నాణ్యమైన చదువులు లేకపోవడం, పర్యావరణ క్షీణత, ఆర్థిక అసమానతలు పెరిగిపోవడం, తదితర ముఖ్యమైన సమస్యల పరిష్కారం కోసం తగిన ప్రయత్నం చేయనీయదు. ఈ సమస్యలను పరిష్కరించడానికి బదులు రాజకీయ వ్యవహారమే ప్రాధాన్యంగా మారిపోయిప్రతీకాత్మకమైన, విభజనకరమైన చర్చలకు దారితీస్తుంది. దీనివల్ల ప్రజల దైనందిన జీవితాలకు అందవలసిన ప్రయోజనాలు సరిగ్గా అందకుండాపోతాయి. ఈ దూకుడు సైద్ధాంతిక ఎత్తుగడలు బిజెపి రాజకీయ ప్రయోజనాలను ఏ విధంగానూ నెరవేర్చలేవు. వాస్తవానికి అవి వ్యతిరేక పరిణామాలకు దారితీస్తాయి.ఉదాహరణకు ఉప్పు, నిప్పులా భగ్గుమంటూ విడిపోయే బంధువులు ఉద్ధవ్ థాకరే, రాజ్ థాకరే ఈ పీఠిక పదాల తొలగింపు నిర్ణయానికి వ్యతిరేకంగా చేతులు కలపడం గమనించాల్సిన విషయం. ఈ సిద్ధాంతపరమైన విధానం బిజెపి క్యాడర్‌కు, సిద్ధాంతపరమైన ఎత్తుగడదారులకు సంతృప్తి కలిగించవచ్చు.

## ప్రజాసేవలో దూసుకుపోతున్న జైభీమ్ రావ్ భారత్ పార్టీ :రామప్ప నాయక్



**అనంతపురం 03:** ముస్లిం విద్యార్థుల కు నోటు పుస్తకా లు పంపిణీ చేసిన జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజవర్గం ఇంచార్జ్ రామప్ప నాయక్ జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు ప్రముఖ న్యాయవాది. మాజీ న్యాయ మూర్తి. శ్రీ జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి జిల్లన్ ఉర్దూ ముస్లిమ్స్ పాఠశాలలో ముస్లింమ్స్ మైనార్టీ. పిల్లలకు నోటు పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత పార్టీ. రాప్తాడు నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఆర్డీటీ కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి.. సాకే హరి పిలుపు



**అనంతపురం 03:** ఆర్డీటీని కాపాడుకోవడానికి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి పిలుపునిచ్చారు. గురువారం కళ్యాణ్ దుర్గం పట్టణ సమీపంలోని అక్కమాంబ దేవాలయంలో వివిధ ప్రజా,కుల సంఘాల నాయకులు ఆర్డీటీ లబ్ధిదారుల తో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.ముఖ్యఅతిథిగా హాజరైన సాకే హరి మాట్లాడు తూ..కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ నిధులు రాకుండా అడ్డుకోవడం చాలా అన్యాయమన్నారు. పేద ప్రజలకు ఆర్డీటీ చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోలేని విధంగా ఉన్నాయన్నారు.పాదర్ విన్సెంట్ ఫెర్రర్ గొప్ప మానవత్వంతో జీవితకాలం సేవలు అందించారని అలాంటి ఆర్డీటీ పేదలకు దూరమవుతుందంటే జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా కదిలి వచ్చి ఆర్డీటీని రక్షించుకుందామన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ వెంటనే చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఇప్పటికే వివిధ రకాల రూపాలలో ఆర్డీటీ రక్షణ కోసం పోరాటాలు చేశామని త్వరలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు చేయడానికి కమిటీలు వేస్తున్నామన్నారు.అందులో భాగంగానే కళ్యాణ్ దుర్గం పరిధిలోని అన్ని మండలాల్లో అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నామన్నారు. సమావేశంలో వైబి ఓబయ్య.ఎక్స్ జెడ్పిటిసి కొల్లాపురప్ప. ఎమ్మార్పీఎస్ ఆక్కులప్ప.సర్పంచ్ మల్లి పల్లి నారాయణ.ఎమ్మెస్ హనుమంత రాయుడు.నిజవల్లి బాబు.లింగప్ప.చెలిమప్ప. సీబీటీలు మహిళలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు..ప్రజలందరికీ మంచి పాలన అందే దిశగా ముందడుగు!

**- ఎమ్మెల్సీ బీటీ.నాయుడు**





**కర్నూలు జిల్లా :** ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సుపరి పాలనలో - తొలి అడుగు" కార్యక్రమంలో బాగంగా ఈరోజు కర్నూలు నగరంలోని 25 వ వార్డు నందు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన గురించి,చేసిన మంచి గురించి ప్రజలకు వివరించి వాళ్ళ అభిప్రాయాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ బీటీ.నాయుడు ,ఏపీఎస్ఆర్టీసీ కడప రీజినల్ చైర్మన్ పూల నాగరాజు,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకేపోగు ప్రభాకర్ కార్పొరేషన్ డైరెక్టర్లు,జిల్లా నాయకులు మరియు కార్యకర్తలు

## వన మహోత్సవం కార్యక్రమం ర్యాలీని ప్రారంభించిన టీజీ వెంకటేష్



**కర్నూలు జిల్లా :** నగరంలోని ఎన్ఆర్ పేటలో ఉన్న భాష్యం ఇంగ్లీష్ మీడియంస్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన మహోత్సవం ర్యాలీని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్ తో పాటు పాఠశాల బోధన ,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు మొక్కలను చేత పట్టుకొని ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ తన నివాసంలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని చెప్పారు. మొక్కలు నాటి వృక్షాలుగా పెంచడం వల్ల అవి మనిషికి ఎంతో అవసరమైన లక్షల రూపాయల విలువైన ఆక్సిజన్ ను దశాబ్దాల పాటు అందజేస్తాయని చెప్పారు. ప్రకృతిలోని సకల జీవరాసులు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు నాటడం ఎంతో అవసరమని ఆయన వివరించారు. అలాగే విద్యార్థులు కూడా విద్యార్థి దశలోనే క్రమశిక్షణ ,అంకిత భావాన్ని పెంపొందించుకొని జీవితంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని చెప్పారు. అనంతరం భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన మహోత్సవ ర్యాలీనీ రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలియజేశారు. తమ పాఠశాల అభివృద్ధికి ఆయన సంపూర్ణ సహకారం అందజేస్తున్నారని, భవిష్యత్తులో ఆయన సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు

## ఏజెన్సీ అల్లూరు జిల్లాలో రోడ్లు కొరత



**గంగవరం :** అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం సిడి పాలెం గ్రామం లో రోడ్డు కొరత. రంపచోడవరం వెళ్లే గ్రీన్ హైవే నుంచి సిడి పాలెం వెళ్లే గ్రామానికి సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరం ఉంటుంది. తారు రోడ్డు వేస్తామని గత ప్రభుత్వంలో అని ఆ రోడ్డుకు జెసిపి తో సదన చేసి గ్రావెల్ వేసి సదిరారు ఎలక్షన్ రావడంతో ఎక్కడ పనులు అక్కడే వదిలేసి రోడ్డు నిర్మాణం ఆపేశారు. ఆ గ్రావెల్ రోడ్డుపై వెళ్లాలంటే వాహనదారులకి మరి కాలు నడకన వెళ్లే మనుషులకు ఎంతో ఇబ్బందిగా ఉంది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత. పనులు ప్రారంభించి రోడ్డు వేస్తారని ఆ గ్రామస్తులు కోరడమైనది

## డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న 6400 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్,వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలి:ఏఐఎస్ ఎఫ్

**అనంతపురం :**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలి యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలి రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు పేపర్ ప్రకటనలకే పరిమితమా లేక విడుదల ఎప్పుడు
ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయాన్ని పాత విధానంలోనే కొనసాగించాలిఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళ్యాణ్ దుర్గం పట్టణంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నాకళ్యాణ్ దుర్గం పట్టణంలో రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని యువగలం పాదయాత్రలో నారా లోకేష్ గారు ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాత సమయాన్ని కొనసాగించాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం పట్టణంలో ఆర్డిఓ కార్యాలయం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులతో ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన ప్రభుత్వం నుంచి అందక కోర్సు పూర్తి చేసుకున్న ఉద్యోగాలకు వెళ్తున్న సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కోర్స్ పూర్తిచేసుకున్న పై చదువులకు వెళ్లలేక ఉద్యోగాలకు





వెళ్లలేక విద్యార్థులు చిన్నాచితకా పనులు చేసుకుంటున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని వినూత్నంగా నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నెలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మా ప్రభుత్వం ఫీజు నెంబర్స్మెంటు వసతి దీవెన బకాయిలు చెల్లిస్తామని పేపర్ ప్రకటన ఇచ్చినప్పటికీ విద్యాసంస్థల యాజమాన్యులు ఆ ప్రకటనలు చేస్తూ రాష్ట్ర బడ్జెట్లో డబ్బులు ప్రకటించినప్పటికీ నేటికీ విద్యార్థుల ఖాతాలలో జమ కాక కళాశాలకు వెళ్తే సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులుఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.కోర్స్ పూర్తిచేసుకుని ఉద్యోగం వచ్చినప్పటికీ సర్టిఫికెట్లు లేక చేతికి వచ్చిన ఉద్యోగం వెళ్లిపోయిందని బాధతో ఈ రాష్ట్రంలో నిరుద్యోగులు ఆత్మహత్యలు వైపు వెళ్తా ఉన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల కష్టాలు తీర్చి 6400 కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీను మరిచిపోయి విద్యార్థుల ఇబ్బందులు గుర్తించుకోకుండా అధికారంలోకి వచ్చిన ఏడాది పాలన బాగా జరిగిందంటూ సంబరాలు చేసుకుంటు న్నారు కానీ విద్యార్థుల కష్టాలు ఆలోచించడం లేదని మండి పడ్డారు.అదేవిధంగా ఎన్నికలలో ప్రధాన హామీగా ఉన్న పీజీ విద్యార్థులకు ఇచ్చిన జీవో నెంబర్ 77 రద్దు చేస్తామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77వ పేద మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక దూరమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. ఈ సమస్యపైన జులై 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు తదనంతరం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సమీకరించి చలో సీఎం కార్యాలయం పిలుపునిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా ఆఫీస్ బేరర్స్ వెంకట్ నాయక్ మంజునాథ్ నియోజకవర్గ నాయకులు మౌళి మౌనిక ఐశ్వర్య నవీన్ పవన్ మురళి పండు అఖిల్ మోహన్ అజయ్ జగ్గు మను తదితరులు పాల్గొన్నారు

## జూలై 9వ తేదీ దేశవ్యాప్త సమ్మె లో ఆశ వర్కర్ అంగన్వాడి టీచర్స్ భవన నిర్మాణ ఆటోకార్మికులు పాల్గొనండి సిఐటియూ కరపత్రాలు విడుదల

**అనంతపురం :**కార్మిక చట్టాలను మార్చాలని కార్మికులకు అమలు అవుతున్న కొద్దిపాటి సంక్షేమ చర్యలను నిదాకరించాలని లక్ష్యంతో కొత్త లేబర్ కోర్టులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రతిఘటించాలని కేంద్ర కార్మిక సంఘాలు జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేయాలని అమ్మలు గిన్న గ్రామంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా పెద్దపప్పూరు సిఐటియు సిపిఎంమండల కార్యదర్శి అమ్మలదిన్నె కులాయప్ప మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు జూలై 9వ తేదీన జరిగే సమ్మెలో నిర్మాణరంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఏపీ బిల్డింగ్ అండ్ ఆధార్ కన్స్ట్రక్షన్ వర్క్ యూనియన్ మరియు ఆశా వర్కర్ అంగర్వా టీచర్స్ ఆటో యూనియన్ నాయకులు భవన నిర్మాణ కార్మికులు సిఐటియు సిపిఎం నాయకులు అందరూ పాల్గొని దేశవ్యాప్త సన్మానం విజయవంతం చేయాలని సందర్భంగా విజ్ఞప్తి చేశారు భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు కేరళ రాష్ట్రంలో మినహా మిగిలిన రాష్ట్రాల్లో ఆరకోరగానే అమలవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బోర్డు ద్వారా అమలవుతున్న పథకాలను మొత్తం ఆపేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తేబోతున్న లేబర్ కోడ్లు అమలులోకి వస్తే దేశవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు మొత్తం ఆగిపోతాయని సంవత్సరాలు తరబడి పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డులు నిర్వీర్యం కాకూడదంటే కేంద్రం తీస్తున్న లేబర్ కోట్లు అమలులోకి రాకుండా కార్మికులు పోరాడాలని సందర్భంగా విజ్ఞప్తి చేశారు సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వీలుగా ఏర్పాటు చేసిన సేస్ చట్టం నీరుగారిపోతుందని 10 లక్షలు పైబడి నిర్మాణ వ్యయం ఉన్న యజమానులు ఒక శాతం సేస్ కార్మిక సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వీలుగా వెల్ఫేర్ బోర్డుకి చెల్లించేవారని కేంద్రం చేస్తున్న కొత్త లేబర్ కోడ్ లలో 10 లక్షల రూపాయల నిర్మాణ వ్యయాన్ని 50 లక్షలు పెంచాలని ప్రతిపాదించారుఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ స్వర్ణ అంగన్వాడి టీచర్ అరుణ సిపిఎం మహిళా నాయకురాలు ఏ.నాగలక్ష్మి పి ఆంజనేయులు బి శివ ఆటో సుధాకర్ సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య బాలు పి నాగేంద్ర మహిళా నాయకులు లచ్చక్క పెద్ద గంగులు ఓబులమ్మ నల్లమ్మ తదితరులు పాల్గొన్నారు





## నార్పల లో అస్తవ్యస్తమైన ట్రాఫిక్ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు గూగుడుకు భక్తులు ఎక్కువ బస్సులు తక్కువ

**అనంతపురం :**నార్పలమండల కేంద్రమైన నార్పలలో గత రెండు రోజుల నుంచి గూగూడు కుల్లాయి స్వామి దర్శనానికి భక్తులు భారీ ఎత్తున వస్తుండడం ఆ భక్తులందరూ నార్పల మీదనే ప్రయాణం చేస్తుండడంతో మండల కేంద్రమైన నార్పల బస్టాండు కూతలేరు వంతెన గూగుడు రోడ్డులోఎక్కడి కక్కడ వాహనాలు నిలిచిపోవడంతో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టాలు అయిన చిన్న సరిగెత్తు, పెద్ద సరిగెత్తు స్వామి అగ్నిగుండ ప్రవేశం, జలది కార్యక్రమాలు ప్రారంభం కాకనే ట్రాఫిక్ సమస్య ఇలా ఉంటే ప్రధాన ఘట్టాల సమయంలో ఎలా ఉంటుందో అని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కుళ్లాయి స్వామి దర్శనానికి భక్తులు ఎక్కువ బస్సులు తక్కువ.గూగూడు కుల్లాయి స్వామి స్వామి దర్శనానికి రాష్ట్ర నలుమూలల నుండి భారీ ఎత్తున తరలివస్తున్నారు భక్తులకు తగ్గట్టు బస్సులు మాత్రం ఏపీఎస్ఆర్టీ సీ వారు బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ప్రైవేట్ వాహనాలను



ఆశ్రయించాల్సి వస్తోంది దీనిపై అనంతపురం ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూపాల్ ను వివరణ కోరగా ఇప్పటివరకు అనంతపురం నుంచి గూగుడు కి పది స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని రేపటి నుంచి మరిన్ని బస్సులు పెంచి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.నార్పలలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులను ఏర్పాటు చేస్తాం.ఎస్ఐ



సాగర్.మండల కేంద్రమైన నార్పల్లో ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తామని ఈరోజు నుంచి స్పెషల్ ఫోర్స్ పోలీసులు గూగూడుకు వస్తున్నారని. ఉన్న సిబ్బంది మొత్తం గూగూడు లోనే ఉన్నారని గురువారం నుండి గూగూడు తో పాటు నార్పల్లో కూడా ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులను ఏర్పాటు చేస్తామని ఎస్ఐ సాగర్ తెలిపారు

## నాన్ ట్రైబల్ కి ఆధారాలు లేనప్పుడు ఎల్ టి ఆర్ కేసులు పదే పదే వాయిదా ఎందుకు

**రంపచోడవరం :** అల్లూరు జిల్లా. అదే ట్రైబుల్ దగ్గర ఆధార్ లేకపోతే వెంటనే ఎల్ టి ఆర్ కే స్నాన్ ట్రైబల్ కి అనుకూలంగా మార్చేస్తారు పునాదులు తవ్వుతున్నప్పుడు ఎల్ టి ఆర్ కేస్ పెట్టడం ఎప్పుడు అవి మూడంతస్తులు బహుళ భవనాలయ్యాయి. గురువారం నాడు అడ్డతీగల లోని మరియు డివిజన్లోని పలు అక్రమ కట్టడాలను సంబంధించి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పెట్టిన కేసులు వాయిదాకు వచ్చాయి. ఈ కేసులు నేటితో తేల్చేద్దామని పదే పదే ఫోన్లు చేసి అధికారులు తీరా ఎల్ టి ఆర్ కోర్టుకు హాజరైన తర్వాత నా ట్రైబల్ కు ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో నా డ్రైవర్ తరపున అవకాశం ఇస్తూ వాయిదా వేయడం సరికాదని. నేడు లేని ఆధారాలు మరోక్క వాయిదాకి ఎలా వస్తాయని అర్థమవ్వట్లేదని. అంటే తప్పుడు ఆధారాలు సృష్టించడానికి నాన్ డ్రైవర్ కి అవకాశం ఇవ్వడం అని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగులు బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు గత సంవత్సరం నాన్ డ్రైవర్ పునాదులు తీస్తున్నప్పుడు కేసు వేయడం




జరిగిందని సంవత్సరం పాటు వాళ్ళకి లేని ఆధారాలు మరో వాయిదాకి ఎక్కడి నుంచి తెస్తారని అదే ట్రైబుల్ కి ఆధారాలు లేకుంటే ఎల్ టి ఆర్ కేసులను వెంటనే నాన్ ట్రైబల్ కి అనుకూలంగా తీర్పులు ఇస్తారని ఆయన ఆరోపించారు. ఎస్ డి సి కోర్టులో ఆదివాసులకు అన్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. కోర్టులో వాయిదాలు ఇవ్వడం సమాజమే అని అయితే 1/70. చట్ట అమలులో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో వలస వచ్చి నాన్ ట్రైబల్ భూములు ఆక్రమించి బహుళ అంతస్తులు కడుతుంటే ఎటువంటి డాక్యుమెంట్లు లేకపోయినా నాన్ డ్రైవింగ్ కి వాయిదాలు ఇవ్వడం అంటే వాళ్ళు తప్పుడు ధృవపత్రాలు పొంది ఎల్ టి ఆర్ కోర్టుకి సమర్పించడానికి అవకాశం కల్పించడమే అవుతుందని. కావున స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గారు. ఐటీడీఏ రంపచోడవరం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆలోచన చేసి ఎల్ టి ఆర్ కేసులు త్వరగా పూర్తి చేయాలని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మోడిగా నాగరాజు. చూడు ప్రదీప్ కుమార్. అబ్బాయి దొర. ఏడుకొండల దొర. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఇన్చార్జి జిల్లా కలెక్టర్




**కర్నూలు జిల్లా :** రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, స్వయం సహాయక సంఘాల మైక్రో క్రెడిట్ ప్లాన్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఇంచార్జి జిల్లా కలెక్టర్ డా. బి.నవ్య సంబంధిత శాఖల జిల్లా అధికారులు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మెడికల్ రిప్ ల హక్కులను కాపాడాలి

**బి ఎం ఎస్ ఆర్ ఏ రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్**



**కరీంనగర్ :** మెడికల్ రిప్ ల హక్కులను కాపాడాలని బి.ఎం.ఎస్ ఆర్ ఏ రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ అన్నారు. భారతీయ మెడికల్ అండ్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పప్పుల సురేష్ మాట్లాడుతూ మెడికల్ రిప్ ల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి , కేంద్ర మంత్రి కి వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. బి ఎం ఎస్ ఆర్ ఏ కేంద్ర కమిటీ సూచించిన డిమాండ్ లను సంపూర్ణంగా వినతి పత్రంలో వివరించడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా ప్రభుత్వ హాస్పిటల్ లో మెడికల్ రిప్రజెంటేటివ్స్ నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, మెడికల్ రిప్రజెంటేటివ్స్ కి 8 గంటల కచ్చితమైన పని విధానం అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, ఫార్మా కంపెనీల ఆగడాలను అరికట్టే విధంగా చట్ట పరమైన నియమాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు క్యాతం శ్రీనివాస్, మాదాసు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవనాల అభివృద్ధికి చర్యలు

**బుధవారపేట పార్కు ప్రారంభోత్సవంలో టీజీ భరత్**



**కర్నూలు జిల్లా :** నగరంలోని ఉద్యానవనాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టికి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం 16వ వార్డు బుధవారపేటలోని శ్రీ దామోదరం సంజీవయ్య మైదానంలో నడకబాట, ఓపెన్ జిమ్, కిడ్స్ ప్లే ఎక్యూప్‌మెంట్స్, పచ్చదనం, సుందరీకరణ పనులను మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు,నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బుధవారపేట ప్రాంతంలో జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ సేద తీరేందుకు ఒక్క అహ్లాదకరమైన ప్రదేశం లేదని, దీనిని దృష్టిలో ఉంచుకుని చేపల గుంత మైదానంలో రూ.31.4 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. నగర పరిధిలో అన్ని పార్కుల అభివృద్ధి కృషి చేస్తామని, ప్రాధాన్యత క్రమంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యస్.శివమ్మ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు

# ఆలూరు నియోజకవర్గం హొలుగుంద మండలం హెబ్బటం హొళగుంద రోడ్డు మధ్యలో వరినట్లు నాటిన ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి



**ఆలూరు 03:** మాట్లాడు తూ ధణపురం టి ఓ హొళగుంద రోడ్డు దాదాపుగా 30 కి.మీ. అద్వానంగా ఉంది వైస్సార్సీపీ పార్టీ అధికారంలో ఉన్నపుడు టెండర్లను వేశారు, కాని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ టెండర్ల ను రద్దు చేశారు హొళగుంద నుండి ధనాపురం వెళ్లాలంటే ప్రజలు రోడ్డు బాగాలేనందున ప్రయాణం చేయాలన నరాక యాతన అనుభవిస్తున్నారు.చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ లో గుంతలు లేని రోడ్డు ఉండాలన్నారు, కానీ వారు మాటలు తప్ప పనిచేయటం లేదు అని అన్నారు.మా జగనన్న చెప్పినట్టుగా చంద్రబాబు షూరిటీ మోసం గ్యారెంటీవిధంగా హొళగుంద టు ధనాపురం రోడ్డులో టెండర్లను రద్దు చేశారు.రోడ్డు బాగా లేనందున బస్ డిపో మేనేజర్ కొన్ని బస్సులను రద్దు చేశారు, కానీ డిపో మేనేజర్ కి ఫోన్లో మాట్లాడి బస్సు లను అలాగే కొనసాగించాలని చెప్పాను.పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రులు కదా మీరు అప్పుడేమో అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్పి ఇప్పుడు ఏమో పట్టించుకోవడం లేదని అన్నారు.పవన్ కళ్యాణ్ మీరు సినిమాలు తీసేదకి తప్ప రాజకీయాలు పనికిరావు అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి ఇప్పటివరకు 161000 కోట్లు అప్పు చేశారన్నారు సూపర్ సిక్స్ పథకాలు కూడా ఇంతవరకు ఇవ్వలేదు అన్నారు.రాజధాని అమరావతి అభివృద్ధి చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్క ఇటుక కూడా వేయలేదన్నారు వెంటనే హొళగుంద నుండి ధణపురం రోడ్డు టెండర్లను పిలిచి రోడ్డు వెయ్యాలన్నారుఆదోని శాసనసభ్యు లు పార్థసారధి మీ పరిధిలోకి కూడా 10 కి . మీ.రోడ్డు వస్తుంది మీరు కూడా పట్టించుకోవడం లేదన్నారు.పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా మీరు స్పందించకపోతే మీ పార్టీ ఆఫీసును చుట్టూ ముడుతామని హెచ్చరించారు.ఈకార్యక్రమం వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బీవీర్ అభిమానులు పాల్గొన్నారు


# హర హర వీరమల్లు సెల్లాయిడ్ సెన్సేషన్అభిమానుల కోలాహలం మధ్య విడుదలైన థ్రియేటికల్ ట్రైలర్





**అనంతపురం 03:** అభిమానుల ఈలలు కేకలు జేజేలతో ఉగ్రూతలూగిన వి మెగా స్క్రీన్.ట్రైలర్ లాంచ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ కేక్ కట్ చేసి సంబరాలు బాక్స్ ఆఫీస్ పులులను వేటాడే బెబ్బులి పవన్ కళ్యాణ్అంటూ మార్మోగిన నినాదాలుటి.సి.వరుణ్ తో సెల్ఫీలు తీసుకునేందుకు అమితాశక్తి చూపిన అభిమానులుఅందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ ట్రైలర్ ను వీక్షించారు టి.సి.వరుణ్ఈ కార్యక్రమం లో జిల్లా నియోజకవర్గ ఇన్చార్జిలు జిల్లా కమిటీ సభ్యులు నాయకులు మెగా అభిమానులు పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు

# ఎలగందుల ఖిల్లాలో సౌండ్ అండ్ లైటింగ్స్ సిసిస్టమ్స్ పునరుద్దరణ ఎప్పుడు?













**ఎలగందుల ఖిల్లా:** బాదామి, వేములవాడ చాళుక్యుల కాలం నాటి నుండి ఆసఫ జాహీల కాలం వరకు 1500 సంవత్సరాల నుండి రాచరికపు వైభవంతో విలసిల్లుతున్న చారిత్రక ఎలగందుల ఖిల్లాలో సుమారు అయిదు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సౌండ్ అండ్ లైటింగ్ సిస్టమ్స్ ఆగిపోయి సుమారు అయిదు సంవత్సరాలు గడుస్తున్నా, వాటిని పునరుద్దరించడంలో జరుగుతున్న జ్యాప్యానికి ఎలగందుల ప్రాంత వాసులతో సహా, ఉమ్మడి జిల్లా ప్రజలు, చారిత్రకాభిమానులు తమ అందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సకాలంలో స్పందించడం లేదన్న అభిప్రాయాల్ని జిల్లా ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ కు సమీపంలో దిగువ మానేర్ తీరాన ఎలగందుల ఖిల్లా ఉంది. సుమారు రెండువేల సంవత్సరాలు పూర్వ చరిత్రకలిగిన ఎలగందులఖిల్లా పూర్వ కరీంనగర్ జిల్లాకు రాజధానిగా కొన్ని శతాబ్దాల పాటు విలసిల్లింది.గోల్కొండ, ఓరుగల్లు కాకతీయుల కోట, ఖమ్మంకోట, నిర్మల్, ఇందూర్ ఖిల్లా, గాంధారి ఖిల్లా, కౌలాస్ కోట, రాచకొండ దుర్గం, గద్వాల, దోమకొండ, భువనగిరి కోట లతో సమానమైన ప్రతిపత్తి ఎలగందుల ఖిల్లా కల్గి ఉంది. సుమారు వేయి సంవత్సరాలకు పైగా రాచరికపు హోదాని అనుభవించింది. రామగిరి కోటలతో సమానమైన ఈ కోటకు చరిత్రలో ఎనలేని ప్రాధాన్యం ఉంది. 1905 లో నిజాం కాలంలో జరిగిన జిల్లాల పునర్వవస్థికరణలో భాగంగా, ఎలగందుల రాజధానిని నూతనంగా నిర్మించిన కరీంనగర్ కు మార్చారు. ఎలగందులో కోట ప్రకృతి ఒడిలో ఉన్నట్లు ఉంటుంది. సుమారు రెండువందల అడుగుల ఎత్తైన గుట్టపై రాతి గోడలు, బురుజులు, కోట భద్రతగా చుట్టూ రెండు రాతి ప్రాకారాలు, కోటకు భద్రతగా చుట్టు అమర్చిన మొసల్ల కందకం,కోట ఎక్కడానికి మెట్లు, పక్కన మానేర్ నది, కోట పై భాగాన మసీదులు, అర్థ గోళపు పై కప్పులు, కోట అవరణలో రెండు మెట్ల బావులు, పాత కాలపు నాటి చింతచెట్టు, మసీదులకు అమర్చిన మినార్ గుమ్మటాలు, బారూద్ ఖానా, కోట కింద ఖిలేదార్ నివాసాలు, ధాన్యాగారాలు, బందీఖానాలు, భద్రతాసిబ్బంది విశ్రాంతి గృహాలు, మండపాలు,రాతిగోడలు, అందమైన ప్రవేశ ద్వారాలు కల్గియుంది.దిగువ మానేర్ తీరం దీని ఆకర్షణను రెట్టింపు జేస్తున్నది. ఇది వంద ఎకరాల విస్తీర్ణంలో ఉంది. బాదామి చాళుక్యులు, వేములవాడ చాళుక్యులు, కళ్యాణీ చాళ్యుక్యులు, కాకతీయులు, బహమనీలు, కుతుబ్ షాహీలు, మొగలాయిలు, ఆసఫ జాహీలు ఈ కోటను పాలించారు. ఊరిలో దోమినార్, కోట ప్రవేశ ద్వారాలు, నాగన్న మెట్ల బావి, సర్వబంధం మండపం, చింతామణి చెరువు వంటివి అదనపు ఆకర్షణలు నిలుస్తున్నాయి. ఈ కోట అవరణలో శిలాశాసనాలు కూడా దొరికాయి. ఔరంగజేబు ఈ కోటను, రామగిరి కోటను సందర్శించిన దాఖాలాలు ఉన్నాయి.ప్రస్తుతం తెలంగాణాలోని హైదరాబాద్ లోని గోల్కొండ ఖిల్లా, వరంగల్ లోని వరంగల్ కోటలో పర్యాటక ప్రమోషన్ దృష్ట్యా సౌండ్ అండ్ లైటింగ్స్ సిస్టమ్స్ విజయవంతంగా నడుస్తున్నాయి. 2009-2014 మధ్యన కరీంనగర్ ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ గారు పార్లమెంట్ లో చారిత్రాత్మకమైన ఎలగందుల ఖిల్లాను పర్యాటక ప్రాంత అభివృద్ధిలో భాగంగా, అక్కడ గోల్కొండ కోట లాగా సౌండ్ అండ్ లైటింగ్స్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రశ్నకు స్పందించిన అప్పటి కేంద్ర పర్యాటక శాఖామాత్యులు కొణతల చిరంజీవి గారు, ఒకే అని హామి ఇచ్చారు. ప్రస్తుత సమయంలో తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో బిసి. సంక్షేమం, రవాణా శాఖామంత్రిగా పొన్నం ప్రభాకర్ గారు పనిచేస్తున్నారు. వీరు హుస్నాబాద్ ఎమ్మెల్యేగా 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో గెలుపొందారు. 2013లో చిరంజీవి కరీంనగర్ జిల్లాలో పర్యటించినపుడు ఎలగందుల కోటకు స్వయంగా విచ్చేసి, పునాది రాయి కూడా వేసి వెళ్ళారు. ఇందులకై అయిదు కోట్ల రూపాయల నిధులను విడుదల చేశారు. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణా విడిపోయింది. కొత్త రాష్ట్రంగా తెలంగాణా ఆవిర్భావమైంది. 29 వ ప్రత్యేక రాష్ట్రంగా అవతరణకు నోచుకొన్నాది. కేంద్ర పర్యాటక మంత్రి చిరంజీవి నిధుల అమోదం వల్ల సుమారు రెండేళ్ళు ఆలస్యంగా, ఎలగందుల కోటలో సౌండ్ అండ్ లైటింగ్ వ్యవస్థను 2016 లో ఏర్పాటు చేశారు. అప్పటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలోని రాష్ట్ర సాంస్కృతిక, గిరిజన శాఖల మంత్రివర్యులు స్వర్గీయ అజ్మీరా చందూలాల్ గారు, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా మంత్రి వర్యులు ఈటెల రాజేందర్ తో కలిసి ఈ నూతన సిస్టమ్స్ ను ప్రారంభించారు.ఈ సిస్టమ్ పనిచేయడానికై అయిదు గురు ఉద్యోగులు కూడా నియామక మయ్యారు. వంద ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎలగందుల కోటను పారిశుధ్యం చేసి, చక్కగా తీర్చిదిద్దారు. జిల్లాకు చెందిన జగిత్యాల సీనియర్ చరిత్రకారులు జైశెట్టి రమణయ్య గారు ఇందుకు సంబంధించిన ఒక స్క్రిప్ట నురాయగా, శిలాఫలకంపై రాశారు.ఈ శిలాఫలకాన్ని కోట ఆవరణలో ఉంచారు. ప్రతిరోజూ సాయంత్రం రెండు షోలను ఏర్పాటు చేశారు. టిక్కెట్టు రేట్లు పెద్దలకు యాభై రూపాయలు, పిల్లలకు 25 రూపాయలు ఏర్పాటు చేశారు. 40 నిమిషాల వ్యవధిలో షోను రూపొందించారు. సందర్శకుల నుండి ఊహించినంతటి దానికన్నా ఎక్కువా స్పందన కనిపించింది. ఎలగందుల నుండి కరీంనగర్ కు ఉన్న 8 కిలోమీటర్ల పాత మార్గాన్ని పునరుద్దరించాలని ఈ సందర్భంగా అప్పటి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కోరడంతో, అప్పటి రోడ్ల భవనాల శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు 60 కోట్ల రూపాయలు మంజూరీ చేశారు. పనులు టెండర్లు జరిగి, చేబట్టిన పనులు తొమ్మిదేళ్ళ తర్వాత పూర్తికావస్తున్నాయి. దిగువ మానేర్ జలాలపై రెండు వంతెనల నిర్మాణాలు పూర్తయితే, కరింనగర్ నుండి ఎలగందులకు కేవలం ఎనిమిది కిలోమీటర్ల దూరమే ఉంటుంది. ఈరోడ్డు వల్ల సుమారు ఆరు కిలోమీటర్ల దూరం కరీంనగర్ వాసులకు కలిసి వస్తుంది. అంతేకాక ఎలగందుఅకు ఆర్టీసి బస్సు సౌకర్యం, కోట ఆవరణలో ఒక హరిత క్యాంటిన్ ఏర్పాటు చేయాలన్న ప్రజల డిమాండ్ కు ప్రభుత్వం సుముఖతను వ్యక్తం చేసింది.ప్రారంభించిన కొన్నాళ్ళకే యంత్రాలలో లోపాలు రావడంతో తిరిగి మరమ్మత్తులు చేసి,కొన్ని నెలల తర్వాత షోలను పునరుద్ధరించారు. మూడేళ్ళ పాటు ప్రతి రోజు సాయంత్రాల్లో రెండు షోలు అంతరాయాలు లేకుండా నడిచాయి. ఇందువల్ల ఆదరణ పెరిగి ఎలగందుల కోట కు సందర్శకుల రద్దీ పెరిగింది. 2020లో పడిన భారీ వర్షాల వల్ల ఎలగందుల కోటలోని సిస్టమ్స్ పూర్తిగా దెబ్బతిన్నాయి.ఇవి బాగు చేయడానికి అధికార యంత్రాంగం ముందుకు రాకపోవడంతో ఎంతో అట్టహాసంగా, పర్యాటక వైభవంతో చెలరేగిన ప్రదర్శనలకు అంతరాయం ఏర్పడింది.ఈ లోగా విశ్వమహమ్మారి కరోనా విజృభించడంతో ఈ యంత్రాలను మరమ్మత్తులు చేసే బాధ్యతలను ఎవ్వరూ పట్టించుకోలేదు.ప్రదర్శనలు ఇంచార్జీగా ఉన్న ఎం. విజయ కుమార్, రాంప్రసాద్‌ల బృందం హైదరాబాద్‌కు వెళ్ళిపోయినట్లు తెలిసింది ప్రస్తుతం ఈ యంత్రాలను బాగు చేయించి ప్రదర్శనలు పునరుద్దరించాలని ఉమ్మడి జిల్లా ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నారు.ఈ షో ఏర్పాట్లకు ప్రధానకారుకులైన అప్పటి ఎంపి పొన్నం ప్రభాకర్ గారు తెలంగాణా ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నతమైన హోదాలో ఉన్నారు.తక్షణమే మంత్రి గారు స్పందించి ఎలగందుల కోటలో ఆగిపోయిన ప్రదర్శనలను పునరుద్దరించాలని ఉమ్మడి జిల్లా ప్రజలు కోరుతున్నారు. అలాగే ఎలగందుల కోట అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాల్సి ఉంది. ప్రస్తుతం ఎలగందుల ఖిల్లా రాష్ట్ర పురావస్తు శాఖ పరిధిలో ఉంది.

# అమెరికా 249వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**(04 జూలై "అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం" సందర్భంగా)**

ఇంగ్లాండ్ పాలనలో ఉన్న అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రజలు చేపట్టిన అమెరికన్ విప్లవ పోరాటం ఫలితంగా 04 జూలై 1776న స్వాతంత్ర్య పొంది స్వేచ్ఛ వాయువులు పీల్చుకోవడం జరిగింది. ఈ మహాఘట్టాన్ని పురస్కరించుకొని 04/05 జూలై రోజున అమెరికాలోని 50 రాష్ట్రాలు సెలవు దినాన్ని పాటిస్తూ, 1812లో జరిగిన యుద్ధం అనంతరం "యూఎస్ ఇండిపెండెన్స్ డే" లేదా "అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం" ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. 1870 తర్వాత స్వాతంత్ర్య దినోత్సవం రోజున వేతనంతో కూడిన సెలవు దినం ప్రకటించబడింది.ఈ ఉత్సవాల్లో భాగంగా కవాతులు, వినోద కార్యక్రమాలు, సభలు, సమావేశాలు,క్రీడలు, కుటుంబ కలయికలు, బాణాసంచా వెలుగులు, విహార యాత్రలు లాంటి వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొంటారు. 1776కు పూర్వం అమెరికాకు చెందిన 13 కాలనీలు బ్రిటీష్‌కు చెందిన కింగ్ జార్జ్-3 చక్రవర్తి పాలనలో ఉండేవి. అమెరికన్ల స్వాతంత్ర్య పోరాట ఫలితంగా 02 జూలై 1776న స్వాతంత్ర్య ప్రకటన చేసినప్పటికీ 04 జూలైన మాత్రమే సంతకాలు చేయడంతో అదే రోజున అమెరికన్లు తమ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

**యూఎస్ జాతి పిత 'జార్జ్ వాషింగ్టన్:**

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ చక్రవర్తి పాలనలో అమెరికన్లు దుర్భరమైన బానిస బతుకులు గడపడంతో జార్జ్ వాషింగ్టన్ నేతృత్వంలో పెద్ద ఎత్తున పోరాటాలు, ఉద్యమాలు జరగాలని చరిత్ర స్పష్టం చేస్తున్నది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత అమెరికన్లు తమదైన రాజ్యాంగంతో తొలి అధ్యక్షుడిగా 1789 - 97 మధ్య జార్జ్ వాషింగ్టన్ ఎంపిక కావడం, పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడంతో జార్జ్ వాషింగ్టన్‌ను "అమెరికా సంయుక్త రాష్ట్రాల జాతి పిత (ఫాదర్ ఆఫ్ యూఎస్)"గా గౌరవం ఇవ్వడం జరిగింది. తనకంటూ ఒక రాజ్యాంగం లేకుండానే 1776 నుంచి 1789 వరకు ఎనిమిది మంది అధ్యక్షులుగా సేవలు అందించినప్పటికీ 1987లో ఏర్పడిన అమెరికా రాజ్యాంగ రచన కమిటీకి జార్జ్ వాషింగ్టన్ చైర్మన్‌గా వ్యవహరించి ప్రధాన భూమిక నిర్వహించారు. స్వాతంత్ర్యం పొందిన అమెరికాకు 47వ అధ్యక్షుడిగా నేడు డొనాల్డ్ ట్రంప్ వివాదాస్పద రీతుల్లో సేవలు అందిస్తున్నారు. జార్జ్ వాషింగ్టన్ ప్రభుత్వం 1792లో వైట్ హౌజ్ నిర్మాణం ప్రారంభించగా 1800లో జాన్ ఆడమ్స్ అధ్యక్షుడి కాలంలో పూర్తి కావడం, పాలనకు అందుబాటులోకి రావడం జరిగింది.నేడు 249వ స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకుంటున్న అమెరికన్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# అమ్మాయిలు ఆత్మరక్షణ టెక్నిక్స్ నేర్చుకోవాలి

**- కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, విశ్రాంత ప్రిన్సిపల్, వి రవిందర్ రెడ్డి, ఆల్ఫోర్స్ మహిళా కళాశాల**













**కరీంనగర్ :** నేటి ఆధునిక యుగంలో అమ్మాయిలు, మహిళలు తమ ఆత్మ రక్షణ కోసమ తామే సిద్ధంగా ఉండాలని, సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్చుకొని ధైర్యంగా పురుషాధిక్య సమాజంలో ముందుకు సాగాలని విశ్రాంత ప్రిన్సిపల్ లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, ఆల్ఫోర్స్ మహిళా కళాశాల చైర్మన్‌లు అన్నారు. స్థానికి డాక్టర్స్ స్ట్రీట్ సమీప ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఆల్ఫోర్స్ మహిళా కళాశాల లియో విధ్యార్థినిలు నిర్వహించిన "సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ కార్యశాల"ను ప్రారంభించి మాట్లాడుతూ ఆపదలో ఉన్నపుడు ఎవరే వచ్చి కాపాడతారని ఎదురు చూడకుండా తామే దాడి చేయతలపెట్టిన ఎదుటి వ్యక్తిని ఎదిరించి తమను తామే కాపాడుకునేందుకే విధంగా కొన్ని ఆత్మమ రక్షణ ప్రతి చర్యలను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యశాలలో లియో యువతులు స్వయంగా చేసి చూపించిన ఆత్మరక్షణ టెక్నిక్స్‌ను పాఠశాల బాలికలు తిరిగి చేసి చూపించారు. పాఠశాల హెచ్ఎం కృష్ణ గోపాల్ మాట్లాడుతూ చక్కటి ఆత్మరక్షణ టెక్నిక్స్ నేర్పిన విద్యార్థినిలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా కార్యదర్శి డా ఎస్ మనోహరాచారి, సభ్యులు పి సురెందర్‌లకో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, 100కు పైగా బాలికలు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలను విడుదల చేయాలని తహసీల్దార్ ఆఫీసుకు తాళం



**నార్కట్ పల్లి:** ఫీజు రీయింబర్స్ స్కాలర్ షిప్ మొత్తం 7,500 కోట్ల బకాయి లను వెంటనే చెల్లించాలని నల్గొండ జిల్లా నార్కట్ పల్లి తహసిల్దార్ ఆఫీసును ముట్టడించి ఆఫీస్ కు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా నార్కట్ పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల కు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 29ను రద్దు చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని, విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేని యెడల ప్రభుత్వాన్ని అట్టుడికించి ధర్నాలు, రాస్తారోకోలు, బందులు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహలింగం, కావట్టి సత్యనారాయణ, మల్లేష్ శిరీష, రమాదేవి, వైష్ణవి, సుకుమార్, వారాహి, మనీషా, మానస తదితరులు పాల్గొన్నారు.

# జూలై 5న మున్నూరు కాపుల సదస్సు

### వి.హనుమంతరావును ఆహ్వానించిన మున్నూరు కాపు నేతలు



**హైదరాబాద్ :** అంబర్పేట్ లో జూలై 5వ తేదీ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు మున్నూరు కాపు కుల బంధువుల సదస్సు జరగనున్నది. ఈ సదస్సుకు అంబర్పేట్ నియోజక వర్గం నలుమూలల నుంచి వందలాది మున్నూరు కాపు కుటుంబ సభ్యులు హాజరుకావాలని ఈ సమావేశానికి రావలసిందిగా మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు ను ఆయన నివాసంలో అంబర్పేట్ నియోజకవర్గ వర్గానికి చెందిన మున్నూరు కాపు ప్రముఖులు కలిసి ఆహ్వానించడం జరిగింది. ఆహ్వానించిన వారిలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కాశెట్టి ఆనంద్, పిసిసి రాష్ట్ర నాయకులు పోలినేని రామ్మోహన్ రావు, విశ్రాంత ఎస్పీ రాంపల్లి జైహింద్, నియోజకవర్గం కోఆర్డినేటర్ ఉప్పు సత్యనారాయణ, కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# అభ్యాసన నైపుణ్యాలు, పర్యావరణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్:** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, గురువారం మండల ప్రజా పరిషత్ అప్పర్ ప్రైమర్ స్కూల్, బ్రాహ్మణపల్లి, (లక్ష్మీపురం), మండల ప్రజా పరిషత్ స్కూల్ కొమ్ముగూడెంలోని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల ఆవరణంలో సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనం, తరగతి గదులను,పరిసరాలను పరిశీలిం చారు ,ఈ సందర్భనలో విద్యార్థుల హాజరు, అభ్యాసన సామర్థ్యాలు,తరగతి గదుల్లో బోధనా పరిస్థితులు,మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. ఈ కార్యక్రమం లో డిఎస్ఓ అప్పారావు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర లెజిస్టేటివ్ కౌన్సిల్ చైర్మన్ కి శ్రీ మహంకాళి దేవాలయం వారి బోనాల ఆహ్వానం



**ఉప్పుగూడ:**2025 సంవత్సరపు ఉప్పుగూడ శ్రీ మహంకాళి దేవాలయం 76 వార్షికోత్సవ బోనాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర లెజిస్టేటివ్ కౌన్సిల్ చైర్మన్ గారైన గుత్తా సికిందర్ రెడ్డి గారిని కలిసి (20-07-2025) బోనాల ఉత్సవాలకు హాజరు అవ్వాలని ఆలయ అధ్యక్షుడు జనగామ మధుసూదన్ గౌడ్ గారు ఆహ్వానించారు. సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా అమ్మవారి యొక్క దర్శనానికి విచ్చేస్తానని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలను మరియు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు జనగామ మధుసూదన్ గౌడ్ కార్యదర్శులు భవాని శంకర్ ఆనంద్ సుధాకర్ మరియు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచిత ల్యాప్టాప్ ల పంపిణీ



**వెల్దండ:** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ( బాలికల ) పాఠశాలకు " తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ మరియు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచితంగా ఎనిమిది ల్యాప్టాప్ లను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ మారుతున్న డిజిటల్ ప్రపంచంతో పోటీగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా సన్నద్ధం కావాలని,వారికి కావాల్సిన సదుపాయాలను కల్పించి,వారిలోని ప్రతిభను ప్రోత్సహించి, వారి లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాడానికి తన వంతు ప్రయత్నంగా ల్యాప్టాప్‌లను అంద జేస్తున్నాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నం, ఉపాధ్యా యులు మురళితో పాటు సీనియర్ నాయకులు దశరథ్ నాయక్,లాలూ నాయక్, నర్సింగ్, రమేష్, రఘు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్,రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను మార్చాలి

### బాధితురాలు బొలుగు భాగ్యమ్మ ఉప్పలయ్య



**వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని అరూరు గ్రామంలో బొలుగు భాగ్యమ్మ భర్త ఉప్పలయ్య తమ ఇంటి వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ఉండడం వల్ల వచ్చి పోయే ప్రజలుప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కాలం గడుపుతున్నారు.గత కొద్ది రోజుల క్రితం కరెంట్ షాక్ తో నాలుగు గొర్రెలు చనిపోయాయి మూడు రోజుల క్రితం నాకే కరెంట్ షాక్ రావడంతో రావన్నపేట ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందాను ఇట్టి విషయంపై పైన ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన ఎలాంటి స్పందన పట్టించుకోవడం లేదు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి, ఏ,ఇ, డి,ఇ, ఈ విషయం పైన వెంటనే స్పందించి ఇక్కడి నుండి ట్రాన్స్ ఫార్మర్ ను వెంటనే తీసివేయాలని కోరుకుంటున్నారు. కొరితల కరుణాకర్, రైస్ మిల్ ఓనర్ తన అవసరం కోసం బాధితురాలు ఇంటి వద్ద అమర్చి వల్ల ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎలాంటి స్పందన లేకపోవడం వలన ఇప్పటికి అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నామని.. ఇప్పటికైనా తొలగించకపోతే మా ఎరుకల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వలిగొండ సబ్ స్టేషన్ దగ్గర ధర్నా చేయడంతో పాటు ఎస్టీ ఆక్ట్ కింద కూడా కేసు నమోదు చేయాలబాధితురాలు కోరారు. ఈ కార్యక్రమంలో బండారు నరసింహ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రాణాంతకంగా మారుతున్న ప్లాస్టిక్ డాక్టర్ బి సీతారాం



**హైదరాబాద్ :** ప్లాస్టిక్ ముప్పును గుర్తించి ప్రత్యామ్నాయ మార్గాల కొరకు ప్రభుత్వాలు చొరవ చూపాలని , పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది అని ప్రముఖ వైద్యులు డాక్టర్ బి. సీతారాం అన్నాడు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగు రహిత దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీలక్ష్మీ నగర్ కాలనీ జిహెచ్ఎంసి పార్క్ అత్తాపూర్.తెలంగాణ ఎకనామిక్ ఫోరం ఎ బి సి లాఫింగ్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్లాస్టిక్ బ్యాగు రహిత సమాజ స్థాపనలో పౌరసమాజం పాత్ర అనే అంశంపై ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ డాక్టర్ బి సీతారాం మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల ఏర్పడే ఆరోగ్య సమస్యలు సామాజిక ఆర్థిక సమస్యలపై పౌర సమాజం ప్రజలను జాగృత పరచాల న్నారు.ప్రపంచ దేశాలు అభివృద్ధిలో ముందుకెలుతున్నా ఆయా దేశాల భూ పరిసరాలు ప్లాస్టిక్ మయమై పోతున్నాయి. పర్యా వరణం మీద భయంకరమైన ఒత్తిడిలు పెరిగి ప్లాస్టిక్ కాలుష్యం పెరిగింది ఒకసారి వాడే ప్లాస్టిక్ బ్యాగులు భూమి జీవితానికి ముప్పుగా మారాయన్నాడు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎకనామిక్ ఫోరం సభ్యులు ఏ బి సి లాఫింగ్ క్లబ్ సభ్యులు మహేందర్ శ్రీనివాస్ బుచ్చయ్య ప్రభాకర్ చంద్ర రెడ్డి , ఏ బి సి లాఫింగ్ క్లబ్ ఉపాధ్య క్షులు రిటైర్డ్ బ్యాంక్ అధికారి శ్రీపాద సత్యనారాయణమూర్తి నేషనల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ మేనేజ్మెంట్ సంస్థ రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్ నడికుడి ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

# జూన్ నెలలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించిన భక్తుల సంఖ్య 2.43 లక్షలు దాటి రికార్డు స్థాయికి



**భద్రాచలం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇటీవల భక్తుల రద్దీతో కిటకిటలాడింది. 2025 జూన్ నెలలో మొత్తం 2,43,512 మంది భక్తులు స్వామివారి దర్శనార్థం భద్రాచలాన్ని సందర్శించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గత సంవత్సరం ఇదే కాలంలో, అంటే 2024 జూన్ నెలలో భద్రాచలాన్ని దర్శించిన భక్తుల సంఖ్య 2,03,210 మాత్రమే. దాంతో పోలిస్తే ఈ సంవత్సరం 40,302 మంది అధికంగా వచ్చారు. గత కొన్ని సంవత్సరాల్లో జూన్ నెలలో నమోదైన అత్యధిక భక్తుల రికార్డుగా ఇది నిలిచింది. ఈ నెలలో జరిగిన పౌర్ణమి ఉత్సవాలు, ఆదివారాల కళ్యాణోత్సవాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తుల రాకను మరింతగా ఆకర్షించాయి. భద్రాచలం దేవస్థానం తరఫున బహిరంగ ప్రవేశ ద్వారాల ఏర్పాటు, తాగునీటి వసతి, ప్రసాదాల పంపిణీ, పార్కింగ్ వసతుల విస్తరణ వంటి ఏర్పాట్లు భక్తులకు అనుకూలంగా మారాయి. సీతారాముల కల్యాణమనే అతి పవిత్రమైన భావనతో భక్తులు దూరదూరాల నుంచి వచ్చి స్వామివారిని దర్శించుకోవడం తాము జన్మజయంగా భావిస్తారు. గోదావరి తీరం, హరిద్వార సమానమైన పవిత్రత, తాజా ప్రసాదం వంటి ప్రత్యేకతలతో భద్రాచలం దేవస్థానం దేశవ్యాప్తంగా ఉన్న భక్తులను ఆకర్షిస్తో

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి :** తలకొండపల్లి మండలం దేవునిపడకల్ గ్రామానికి చెందిన దాస మురారి గురువారం ఉదయం ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం అనుచరులు వారి ఇంటికి వెళ్లి నివాళు లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన వంతు సహాయం గా 3000 మూడు వేల రూపాయలు రామకృష్ణ పురం వాస్తవ్యులు శతబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి గారి తరుపున 4.000 నాలుగు వేల రూపాయలు, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి తరుపున 3.000 మూడు వేయిల రూపాయల అర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం. రాజమోని శంకర్, అంబటి బిక్షపతి, తుమ్మల మల్లేష్, బక్కి వేణు, జినుకుంట్ల నవీన్ గౌడ్, వర్కలా శ్రీను, దాస సత్యనారాయణ అంబటి ఇస్తారి.రావిచేడ్ లక్ష్మయ్య. రాజమోని జంగయ్య, , వారి కుటుంబ సభ్యులు దాస వెంకటరమణ,మరియు దాస విజయ్ వారి కులస్థులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ హింస పై అవగాహన కార్యక్రమం



**హైదరాబాద్ :** సిడి ఇడబ్ల్యు (సెంటర్ ఫర్ డెవలప్మెంట్ అండ్ ఎంపవర్ మెంట్ ఆఫ్ ఉమెన్) అంబర్ పేట వారి ఆధ్వర్యంలో ఆడిక్ మెట్ డివిజన్ వడ్డెర బస్తీ, లో జరిగిన అవగాహన కార్యక్రమంలో బస్తీ వాసులకు ఉమెన్ సేఫ్టీ వింగ్, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు (సి ఇడుబ న) అందించే కౌన్సిలింగ్ సేవల గురించి, సహయం కోసం, గృహహింస సంబంధిత వివరాలను తెలిపారు.జాగృతి పోలీస్ కళా బృంధం (నల్గొండ) వారు తమ కళాపాటలతో ప్రజలకు మహిళలపై జరుగుతున్న దాడులు, గృహ హింస పై, షిటీమ్స్, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల పై అవగాహన మరియు చైతన్య పరిచారు. అంబర్ పేట మహిళ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ అన్నపూర్ణ, సిబ్బంది నల్లకుంట పిస్ స్టాఫ్, కమ్యూనిటీ పెద్దలు, సిడీ ఇడబ్ల్యు ప్రతినిధులు పాల్గొన్నారు.

## జులై 9న జిపి కార్మికులు సమ్మె..

### ఎంపిడివోకు నోటీసు.



**ఇనుగుర్తి:** దేశవ్యాప్త సమ్మె లో భాగంగా ఇనుగుర్తి మండల ఎంపీడీవో హరి ప్రసాద్ కు సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు గురువారం సమ్మె నోటిస్ అందజేశారు. ఈ సందర్భం గా సిఐటియు మండల కార్యదర్శి జయరాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న నిర్వహిస్తున్న సమ్మెలో కార్మిక లోకమంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ తీసుకురావడం దారుణమని మండిపడ్డారు. కార్యక్రమంలో జి పి కార్మిక మండలం అధ్యక్ష,కార్యదర్శులు బోళ్ల రాములు,బూర యాగలక్ష్మి,గుజ్జునూరి ప్రసాద్,ఎల్లయ్య, దర్గయ్య,దేవేంద్ర యాకమ్మ సుగుణమ్మ సోమక్క ఇద్దమ్మా పార్వతమ్మ ఉమా పాల్గొన్నారు.

## సభ ప్రాంగణాన్ని పరిశీలించిన శాసనసభ్యులు మురళి నాయక్



**మహబూబాబాద్ :** ఈ నెల 6 వ తేదీన జిల్లాకు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల కి వస్తున్నారని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు .ఇందులో భాగంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మహబూ బాబాద్ శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సొంత గ్రామమైన పర్వతగిరి గ్రామ శివారు సోమ్లా తండాలో జరిగే సభ నీ విజయవంతం చేయాలని సంబంధిత ,అధికారులతో , పలు విషయాలు చర్చించి సూచనలు ఇచ్చారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ సభకు వచ్చే నాయకులు, కార్యకర్తలుకి ఏ లాంటి అవాంఛనీయ , సంఘటనలు, ఇబ్బందులు కలగ కు డా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని,సభకు వచ్చే ప్రజలు ఎవరు ఇబ్బంది పడకూడదని పిలుపునిచ్చార . డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో పాటు పలు మంత్రులు,మాజీ ప్రజా ప్రతినిధులు, హాజరవుతారని అన్నారు . ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి , పోలీస్ శాఖ అధికారులు మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య గౌడ్, ఎస్సై వి దీపిక రెడ్డి, సంబంధిత అధికారులు , గ్రామపార్టీ అధ్యక్షులు , మాజీ ఎంపిటిసిలు, కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు

## ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు



**చంద్రాయన గుట్ట :** చంద్రాయన గుట్ట నల్ల వాగు దోబీ ఘాట్ ఈదమ్మ ఆలయం ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి రూపాయలు 9.78 లక్షల నిధులు మంజూరు చేసిందని ఓబీసీ సెల్ నగర ఉపాధ్యక్షుడు కాశ మో ని శ్యామ్ రావు ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు జిహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ టి వెంకన్న,ఈ ఈ సనావుద్దీన్,ఎలక్ట్రికల్ డీఈ సత్యనారాయణ రెడ్డి, లకు కృతజ్ఞతలు తెలిపారు పనులు త్వరలో ప్రారంభిస్తామని విలేకరులకు తెలిపారు

## అంగన్వాడీ హెల్పర్లకు గుడ్ న్యూస్

### ప్రమోషన్ గరిష్ట వయోపరిమితిని 45 నుంచి 50 ఏళ్లకు పెంపు



**హైదరాబాద్ :** అంగన్వాడీ హెల్పర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త ప్రకటిం చింది. అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి పొందే గరిష్ట వయో పరిమితి నీ 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.మహిళా శిశు సంక్షే మ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సంబంధిత ఫైల్‌పై గురువారం నాడు సంతకం చేశారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా 45 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు గల సుమారు 4322 మంది అంగన్వాడీ హెల్పర్లకు టీచర్లుగా పదోన్నతి పొందే అవకాశం ఏర్పడనుంది. గతంలో 45 ఏళ్లు దాటిన తర్వాత ప్రమోషన్ కోసం అవకాశాలు లేకపోయినా, ఇప్పుడు వారికీ మళ్ళీ అవకాశం లభించనుంది. 5.32

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

## చిలుక మధుర ఉపేందర్ రెడ్డి



**ఎల్బీనగర్ :** ఆర్కె పురం డివిజన్ పరిధి లోని అల్కాపురి కాలనీ లోని ఐరా గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో వన మహోత్సవం లో భాగంగా పచ్చదనం పెంపొందించడానికి చెట్లను నాటడం కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పకృతి వనం, పచ్చదనం పై చిన్నారులకు అవగాహన కల్పిస్తూ చెట్లను నాటే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. చెట్ల పెంపకతో నే పర్యావరణ పరిరక్షణ ను కాపాడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మెన్ సందీప్ రావు, మేనేజింగ్ డైరెక్టర్ జార్జ్ పాల్, ప్రిన్సిపల్ పద్మజ, నవీన్, సంధ్య, పద్మశ్రీ, మానస, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ , ఆల్కహాల్ , ఆత్మహత్యలు వద్దు



**హస్తినాపురం :**భగవద్గిత ముద్దు అంటూ వినూత్నంగా ప్లకార్డ్ బోర్డు పట్టుకొని హస్తినాపురం జివిఆర్ కన్వెన్షన్ సిగ్నల్స్ వద్ద ఓ యువకుడు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాడు. ఇలాంటి సందేశం ద్వారా ప్రజలు తొందరపాటు కు గురి కావద్దని పిలుపునిస్తున్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత పుస్తకాలు పంపిణి



**చైతన్యపురి:**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొగ్గారపు శరత్ చంద్ర ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ ఇందిరా నగర్ లోని ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో ఉచిత పుస్తకాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా,రోడ్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి హాజరై విద్యార్థులకు పుస్తకా లు పంపిణి చేశారు. పాఠశాల భవన నిర్మాణం పనులను మధ్యలోనే నిలిపివేశారని ఉపాధ్యా యులు,స్థానిక కాంగ్రెస్ నేతలు దయానంద్ గుప్తా,రాంరెడ్డి ద్రుష్టికి తీసుకొని వెళ్లగా... ప్రభు త్వం ద్రుష్టికి సమస్యను తీసుకొని వెళ్లి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చేస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రతి సంవత్సరం 50 వేల పుస్తకాలు పంపిణి చేస్తున్న శరత్ చంద్రను వారు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, శశిదర్ రెడ్డి, వెంకటేష్ చారి, రవి కేశవ్ నాయుడు, చిన్నా గౌడ్, చరణ్, అరుణ్, రవి కేశవ్ నాయుడు, విజయ రంగ, బంటి తదితరులు పాల్గొన్నారు.

# చిగురింత పెద్దబాల్ రెడ్డి హఠాన్మరణం

**నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**



**బడంగ్ పేట్ :**మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామానికి చెందిన చిగురింత పెద్ద బాల్ రెడ్డి హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి బాధను పంచుకున్నారు, ధైర్యాన్ని అందించారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది సుదీర్ రెడ్డి



**ఎల్బీనగర్ :**ముఖ్య మంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో మేలు అని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ పరిధిలోని చిలకలబస్తీకి చెంది న నిఖిత కీళ్ల నొప్పులకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి నీ సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాభై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు ను కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన నారప రాజు రామచంద్రరావు

**( హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన నారప రాజు రామచంద్రరావు కు శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలిపిన ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. రామచంద్ర రావు . సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి మంచి పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# నాలుగవ రోజు రిలే నిరాహార దీక్ష లో భాగంగా అర్ధ నగ్న ప్రదర్శన



**దమ్మపేట :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో మా బస్టాండ్ మాకు కావాలి,బస్టాండ్ మా హక్కు,బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ 4వ రోజు రిలే నిరాహార దీక్ష లో భాగంగా మోకాళ్ళ పై నిలుచొని తబళ్ళ రవి,సున్నం శ్రీను, తదితరులు,అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు.

# రాజకీయ కక్షలకు పాల్పడితే ఊరుకునేది లేదు - మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

**కోమటిరెడ్డి బ్రదర్స్ పై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్.**
**బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేయడం సిగ్గుచేటు**
**చండూర్ మున్సిపల్ చైర్మన్ ఇల్లు కూల్చడం రాజకీయ కక్షే**
**సొంత పార్టీ ఎమ్మెల్యే లే కాంగ్రెస్ పార్టీ పై అసహనం**



**చండూరు:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తమ నాయకులపై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలు తీసుకుంటోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి రెడ్డి ఆరోపించారు. చండూరులో మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్నకు చెందిన భవనాన్ని కూల్చివేసిన ఘటనపై గురువారం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పోరాట జీవితంలో ఎన్నో కేసులను ఎదుర్కొన్న తమకు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం భయపడే అవసరం లేదన్నారు. ప్రజల్లో తమ ప్రభావం పెరుగుతుండటంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసుల ద్వారా బీఆర్ఎస్ నేతలను భయపెట్టేందుకు ప్రయత్నిస్తోం దని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలనే కోసమే ఈ చర్యలన్నీ జరుగుతున్నాయన్నారు. జిల్లాలో మంత్రుల పనితీరు ఖండనీయమని, గత బీఆర్ఎస్ హయాంలో మంజూరైన రోడ్ల పనులను ఇప్పుడు మేమే చేయిస్తున్నామని గొప్పలు చెప్పు కుంటున్నారని విమర్శించారు. వ్యవసాయ రంగం దండగగా మారిందని,బోనస్ పేరిట ఇచ్చిన హామీలు బోగస్‌గా మిగిలిపో యాయని మండిపడ్డారు. నకిలీ విత్తనాలు, ఎరువుల కొరత రైతులను తీవ్రంగా ఇబ్బందులలోకి నెట్టిందని తెలిపారు. మంత్రు లు మరియు అధికారుల్లో కమిషన్ల కోసమే పోటీ జరుగుతోందని, వడ్లు కొనే వ్యవస్థలో సైతం కమిషన్లు వసూలు అవుతున్నాయ న్నారు. పోలీస్ శాఖ అక్రమ కేసుల ద్వారా ప్రజల నుంచి వసూలు చేస్తోందని ఆరోపించారు. నీటిపారుదల శాఖ మంత్రి ప్రాజెక్టులపై అవగాహన లేకపోవడం వల్ల గోదావరి నీళ్లు ఆంధ్రప్రదేశ్ కు వెళ్లే ప్రమాదం ఏర్పడిందన్నారు. కేంద్రంగా ఉన్న అభివృద్ధి అంశాలపై దృష్టి పెట్టకుండా, మంత్రులు, ముఖ్యమంత్రి వరకు కేవలం కేసీఆర్ ను తిట్టటమే ప్రధానంగా పెట్టుకున్నారని విమర్శించారు. రాష్ట్ర రైతులకు ఇంకా రూ.17 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని, రుణమాఫీ కేవలం 30 శాతమే జరిగిందన్నారు. ఉద్యోగుల బదిలీలకు డబ్బులు వసూలు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరక్తి పెరిగిందని, రాబోయే ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, రెగట్ట మల్లికార్జున్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, కోడి వెంకన్న, కొత్తపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ ను పదవి నుండి తొలగించాలి

**టి ఎన్ జీ వో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరమ్ డిమాండ్.**



**మలక్ పేట్ :**మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ ను పదవి నుండి తొలగించాలి. అని టి ఎన్ జీ వో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరమ్ డిమాండ్ చేశారు. గురువారం మలక్పేట్ లోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్లో భోజన విరామ సమయంలో మార్కెట్ ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరమ్ అధ్యక్షుడు చిలుక నరసింహారెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో లైసెన్స్ హమాలీ అడ కూలి కి ప్రభుత్వం కల్పించిన డ్రెస్సుల పంపిణీ కార్యక్రమంలో లైసెన్స్ లేని వారి కి కూడా డ్రెస్ లు ఇవ్వమని వైస్ చైర్మన్ ఒత్తిడిని ఆది రూల్స్ కి విరుద్ధమని తెలియ చేసే క్రమములో మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి భాస్కర్ పై ఆ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ విచక్షణ రహితంగ దాడి చేసిన విషయాన్ని ముక్త కంఠం తో ఖండిస్తున్నామని అన్నారు.అందుకు నిరసనగా రాష్ట్రం లో ని అన్ని మార్కెట్ కమిటీ ల కార్యాలయ ఆవరణ నందు భోజన విరామ సమయములో ఉద్యోగులు అందరు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయుటకు నిర్ణయించడమయినది అని అన్నారు. మార్కెటింగ్ శాఖ ఉన్నత అధికారులు వైస్ చైర్మన్ విజయ్ కుమార్ పై చట్ట ప్రకారం వారిని ఆ పదవి నుండి తొలగించుటకు చర్యలు తీసుకోవాలి అని అన్నారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని రకాల ఆదేశాలు జారీ చేయుటకు గాను మార్కెట్ కమిటీ ఉద్యోగు ల పక్షాన,టిఎన్ జీ వో మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్‌ఫోరమ్,మార్కెటింగ్ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రిన్సిపుల్ సెక్రటరీ, సంచాలకులు లని కోరుతున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శి ముక్రం, సెక్రటరీ సెంట్రల్ యూనియన్ సంతోష్, ,ఖలీద్ అహ్మద్ అధ్యక్షులు హైదరాబాద్ జిల్లా యూనిట్, రేవంత్, పవన్ ,షరీఫ్ , పుష్ , మాదూరి తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం

**తూప్రాన్ లో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం**
**రక్తదాతలను అభినందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా.**



**మెదక్ :**ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడు తున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయ వంతమైంది అని ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి లు అన్నారు.వారు మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడు తున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను, స్టీల్ వాటర్ బాటిల్స్ ను అందజేసి అభినందించడం జరిగింది. రక్తదాతలు ప్రాణదాతలే అని తల సేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ఐవీఎఫ్ నిరంతరాయం గా రక్తదాన శిబిరాలను డాక్టర్ బాలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్,ఐవిఎఫ్ కోశాధికారి కొడిప్యాక నారాయణ,ఐవిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నర్సింలు గుప్త,ఐవిఎఫ్ యువజన విభాగం అధ్యక్షులు నీల ప్రవీణ్,మండల అధ్యక్షుడు కొడిప్యాక నాగరాజు,పట్టణ అధ్యక్షు డు ఉప్పల అశోక్,కోశాధికారి మాలే సంతోష్ కుమార్,కామారెడ్డి ఐవి ఎఫ్ సమన్వయకర్త ఎర్రం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బడంగ్ పేట్ :**అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు మాజీమంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటేళ్ల సబితా ఇంద్రారెడ్డి సూచించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్, కురుమలగూడ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పెండింగ్‌లో ఉన్న పనులపై సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా గాంధీనగర్ నుండి నాదర్గుల్ వెళ్లే మెయిన్ రోడ్డు నిర్మాణానికి అంతరాయంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, చెట్లు నాలుగు రోజుల్లో తొలగించాలని అన్నారు. రోడ్డు పనులు వారం రోజుల్లో ప్రారంభించాలని విద్యుత్, ఫారెస్ట్ అధికారుల్ని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.కురుమలగూడ జే ఎన్ ఆర్ ఎం అపార్ట్మెంట్ వాసులకి త్రాగడానికి మంచినీరు అందించాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారుల్ని ఆదేశించారు.పలు అభివృద్ధి పనులు టెండర్లు పూర్తయినా ఇప్పటికీ ప్రారంభం కాని పరిస్థితిపై ఆరా తీయగా, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణమని స్పష్టమైందన్నారు. నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని, అవసరమైతే కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్త కాంట్రాక్ట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని, టెండర్ల ప్రక్రియను వేగంగా పూర్తిచేసి పనులను వెంటనే ప్రారంభించాలని,పెండింగ్ పనుల ను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని



సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ, ఫారెస్ట్, హెచ్ఎండబ్ల్యూఎస్ శాఖల అధికారులు, మున్సిపల్ డీఈ, ఏఈలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బోళ్ల అంజయ్య కుటుంబానికి18000 వేల రూపాయలు ఆర్థిక సాయం

**వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామం లో బోళ్ల అంజయ్య,కుమారుడు బోళ్ల శేఖర్ అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి న,మాజీ ఎంపీపీ చిట్టే డి జనార్దన్ రెడ్డి,5000,రూపాయలు అరూరు,డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ %జ, చీ%, రెడ్డి, 6000 రూపాయలు, తుమ్మల నరసయ్య సేవాసమితి నుండి, 6000,రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారి నరసింహ రెడ్డి1000, రు , వలిగొండ మండల ఓబీసీ సెల్, అధ్యక్షుడు చిలకమర్రి కనకాచారి, 500, రు, మాజీ ఎంపిటిసి పోలేపాక చంద్రయ్య, 500 రు, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్, 1000, రు, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవుల బిక్షపతి,1000, రు,సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల, స్వామి,1000, రు, ఆవుల సత్యనారాయణ, 1000, రు, ఓరుగంటి రామచంద్రం,1000, రు మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, బోగారం దాసు, ఉదేశ్, తదితరులు పాల్గొన్నారు



# పాక్ హాకీ జట్టును అడ్డుకోం: కేంద్ర క్రీడాశాఖ

**న్యూఢిల్లీ:** వచ్చే నెలలో ఆసియాకప్ హాకీ టోర్నమెంట్ జరగనున్నది. ఆ టోర్నీలో ఆడేందుకు పాకిస్థాన్ హాక జట్టు రానున్నది. అయితే ఇటీవల ఇండియా, భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పాకిస్థాన్ హాకీ జట్టుకు అనుమతి ఇస్తారా లేదా అన్న అంశం చర్చకు దారి తీసింది. ఆసియాకప్ టోర్నీలో పాకిస్థాన్ హాకీ జట్టును అడ్డుకోబోమని కేంద్ర క్రీడాశాఖ వర్గాలు తెలిపాయి. భారత్‌లో నిర్వహించే బహుళ జాతి పోటీల్లో పాల్గొనే జట్లను తాము ఏమీ అడ్డుకోవడం లేదని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి.. కానీ ద్వైపాక్షిక టోర్నీ అంశంలో నిర్ణయం మరోలా ఉంటుందన్నారు. అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలను బట్టి తాము వెనక్కి తగ్గడంలేదన్నారు. రష్యా, ఉక్రెయిన్ దేశాలు యుద్ధంలో ఉన్నా.. కచ్చితంగా ఆ రెండు జట్లు బహుళ ప్రయోజనాల ఈవెంట్లలో పాల్గొంటాయన్నారు. బీహార్‌లోని రాజ్‌గిర్‌లో ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకు ఆసియాకప్ హాకీ టోర్నీ జరగనున్నది.



సెప్టెంబర్‌లో జరిగే ఆసియాకప్ క్రికెట్ టోర్నీలో పాకిస్థాన్ ఆడుతుందా లేదా అన్న ప్రశ్నకు బదులిస్తూ బీసీసీఐ ఇంకా దీనిపై నిర్ణయం తీసుకోలేదన్నారు. బీసీసీఐ మమ్ములను సంప్రదించినప్పుడు దానిపై అప్‌డేట్ ఇస్తామని కేంద్ర క్రీడా శాఖ చెప్పింది

# సుదీర్ఘ ఫార్మాట్‌లో గిల్ ప్రభంజనం
# రెండో భారత సారథిగా రికార్డు

సుదీర్ఘ ఫార్మాట్‌లో శుభ్‌మన్ గిల్ రికార్డుల పరంపర కొనసాగిస్తున్నాడు. ఇంగ్లండ్ పర్యట నతో టెస్టు సారథిగా ఎంపికైన గిల్.. విమర కులకు బ్యాటింగ్‌తో బదులిస్తూ వరుసగా రెండో శతకంతో అలరించాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో జట్టును పటిష్ట స్థితిలో నిలిపిన అతడు రెండో రోజు అంతే ఏకాగ్రతతో ఆడి 150 పరుగులతో మరో రికార్డు నెలకొల్పాడు. స్పిన్నర్ బషీర్ బౌలింగ్‌లో సింగిల్ తీసి గిల్ ఈ మైలురాయికి చేరువయ్యాడు. తద్వారా ఇంగ్లండ్ మీద 150 ప్లస్ కొట్టిన రెండో కెప్టెన్‌గా చరిత్ర సృష్టించాడీ యంగ్‌స్టర్. ఇంగ్లం డ్‌పై అత్యధిక స్కోర్ బాదిన కెప్టెన్ ఎవర ంటే%ౌ% అజారుద్దీన్. ఈ డాషింగ్ బ్యాటర్ 1990లో ఈ ఫీట్ సాధించాడు. ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానంలో ఆతిథ్య జట్టు బౌలర్లను ఉతికేస్తూ అతడు179 రన్స్ బాదాడు. ఇప్పటికీ ఇంగ్లండ్ గడ్డపై భారత కెప్టెన్‌అత్యుత్తమ స్కోర్ ఇదే. అయితే.. ఈ



మ్యాచ్‌లో గిల్ లెజెండ్ అజారుద్ద్దిన్ రికార్డు బద్ధలు కొట్టడం లాంఛనమే అనిపిస్తోంది.

# కారు ప్రమాదంలో ప్రఖ్యాత ఫుట్‌బాల్
# ప్లేయర్ డియాగో జోటా మృతి

జమోరా : లివర్‌పూల్ జట్టు తరపున ఆడే ప్రఖ్యాత పోర్చుగీస్ ఫుట్‌బాల్ ప్లేయర్ డియాగో జోటా( కారు ప్రమాదంలో మృతిచెందాడు. స్పెయిన్‌లోని జమోరాలో ఆ ప్రమాదం జరిగి ంది. ఆ దుర్ఘటనలో అతని సోదరుడు ఆంద్రే ఫిలెపి కూడా ప్రాణాలు కోల్పోయాడు. లాంబో ర్గిని కారులో వెళ్తున్న సోదరులు.. మరో కారును ఓవర్‌టేక్ చేస్తున్న సమయంలో టైరు పేలింది. దీంతో కారులో మంటలు వ్యాపించ ాయి. అక్కడిక్కడే ఆ ఇద్దరూ మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు.రెండు వారాల క్రితమే జోటా పెళ్లి చేసుకున్నాడు. తన జీవిత భాగస్వామి రూటో కార్డోసోను అతను పెళ్లాడాడు. ఆ జంటకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. జూన్ 22వ తేదీన ఆ ఇద్దరికీ మ్యారేజ్ జరిగింది. గత ఏడా ది లివర్‌పూల్ జట్టు ఫుట్‌బాల్ ప్రీమియర్ లీగ్ టైటిల్ నెగ్గిన విషయం తెలిసిందే. ఆ జట్టులో జోటా సభ్యుడే పోర్చుగల్ జాతీయ జట్టు



తరపున కూడా జోటా ఆడాడు. ఆ దేశం యూఈఎఫ్ఏ టోర్నీ గెలవడంలో అతను కీలక పాత్ర పోషించాడు. ఫార్వర్డ్ ప్లేయర్‌గా జోటాకు మంచి రికార్డు ఉన్నది

# రెండోరోజు కొనసాగుతున్న ఆట

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండోటెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 80 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. టెస్టు కెరీర్‌లో ఇది 23వ హాఫ్ సెంచరీ కావడం విశేషం. మ్యాచ్‌లో జడేజా–శుభ్‌మన్ గిల్ ఇప్పటి వరకు ఆరో వికెట్ వంద పరుగులకుపైగా భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. దాంతో భారత్ 320 పరుగుల స్కోర్ చేయగలిగింది. ప్రస్తుతం గిల్ 115 పరుగులతో, జడేజా 42 పరుగులతో క్రీజులో ఉన్నారు. మ్యాచ్ తొలిరోజు బుధవారం టీమిండియా 85 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 310 పరుగులు చేసిన విషయం తెలిసిందే.గిల్ రికార్డుల మోత..లీడ్స్ తర్వాత, ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో కూడా కెప్టెన్ గిల్ సెంచరీ చేశాడు. ఈ డాషింగ్ బ్యాటర్ 1990లో ఈ ఫీట్ సాధించాడు. ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానంలో ఆతిథ్య జట్టు బౌలర్లను ఉతికేస్తూ అతడు179 రన్స్ బాదాడు. ఇప్పటికీ ఇంగ్లండ్ గడ్డపై భారత కెప్టెన్‌అత్యుత్తమ స్కోర్ ఇదే. అయితే.. ఇంగ్లండ్‌తో వరుసగా మూడు టెస్టు మ్యాచుల్లో సెంచరీ చేసిన ఐదో ఇండియన్ ప్లేయర్‌గా నిలిచాడు. మొహమ్మద్ అజారుద్దీన్, రాహుల్ ద్రవిడ్ వంటి దిగ్గజాల రికార్డులను సమం చేశాడు. గిల్ టెస్ట్ కెరీర్‌లో ఏడవ సెంచరీని 199 బంతుల్లో పూర్తి చేశాడు. ఇటీవల గిల్ ఫుల్ ఫామ్‌లో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్‌తో



జరిగిన చివరి టెస్టులోనూ సెంచరీ చేసిన విషయం తెలిసిందే.ఇంతకు ముందు 2024లో, ఇంగ్లాండ్ జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత్‌కు వచ్చిన సమయంలో ధర్మశాలలో జరిగిన మ్యాచ్‌లో గిల్ 110 పరుగులు చేశాడు. ఈ క్రమంలో ఇంగ్లాండ్‌పై వరుసగా మూడు సెంచరీలు సాధించిన ఐదో ప్లేయర్‌గా నిలిచాడు. అలాగే ఇంగ్లాండ్‌పై వరుసగా రెండవ సెంచరీ సాధించిన మూడవ భారత కెప్టెన్‌గా రికార్డులకెక్కాడు. ఇంతకు ఈ ఘనతను విజయ్ హజారే, మొహమ్మద్ అజారుద్దీన్ సాధించారు. ఇద్దరూ ఢిల్లీ, బ్రబోర్న్ (1951–52), లార్డ్స్, ఓల్డ్ ట్రాఫోర్డ్ (1990)లలో ఈ ఘనతను సాధించారు.

# అదిరిపోయే ఏఐ ఫీచర్లు, భారీ బ్యాటరీతో
# లాంచ్ అయిన ఒప్పో కొత్త స్మార్ట్ ఫోన్.

వినియోగదారులను ఆకట్టుకునే ఫీచర్లు కలిగిన ఫోన్లను అందించడంలో ఈ మధ్య కాలంలో ఒప్పో చాలా పేరుగాంచింది. మార్కెట్‌లో ఎప్పటికప్పుడు తన వాటాను కూడా పెంచుకుంటూ వస్తోంది. అందులో భాగంగానే యూజర్లకు నచ్చేలా మరో నూతన స్మార్ట్ ఫోన్‌ను భారత్‌లో లాంచ్ చేసింది. ఒప్పో రెనో 14 పేరిట ఈ ఫోన్ లాంచ్ అవగా ఇందులోనే రెనో 14 ప్రొ పేరిట మరో వేరియెంట్‌ను కూడా ఒప్పో లాంచ్ చేసింది. రెనో 14 స్మార్ట్ ఫోన్‌లో 6.59 ఇంచుల డిస్‌ప్లే ఉండగా, ప్రొ మోడల్‌లో 6.83 ఇంచుల డిస్‌ప్లేను ఏర్పాటు చేశారు. ఈ రెండు డిస్‌ప్లేలు కూడా 1.5కె రిజల్యూషన్‌ను కలిగి ఉండడంతోపాటు ఇవి అమోలెడ్ డిస్‌ప్లేలు కావడం విశేషం. అందువల్ల ఈ ఫోన్ల డిస్‌ప్లేలు చాలా క్వాలిటీగా ఉంటాయి. నాణ్యమైన దృశ్యాలను వీక్షించవచ్చు.5 మేజర్ అప్‌డేట్స్..ఒప్పో రెనో 14 స్మార్ట్‌ఫోన్‌లో మీడియాటెక్ డైమెన్సిటీ 8350 ఆక్టాకోర్ ప్రాసెసర్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఫోన్లలో ఏఐ ఆధారిత డ్యుయల్ కూలింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. అందువల్ల ఈ ఫోన్లను ఎంత తీవ్రంగా ఉపయోగించినప్పటికీ అంత హీట్‌కు గురి కావు. ఇక ఈ రెండు ఫోన్లలోనూ 12జీబీ ర్యామ్, 512 జీబీ స్టోరేజ్ లభిస్తున్నాయి. వీటికి ఐపీ66, 68, 69 వాటర్, డస్ట్ రెసిస్టెన్స్ ఫీచర్లను అందిస్తున్నారు. ఇన్ డిస్‌ప్లే ఆప్టికల్ ఫింగర్ ప్రింట్ సెన్సార్ కూడా ఉంది. ఈ ఫోన్లలో ఆండ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టమ్ లభిస్తుంది. వీటికి గాను 5 మేజర్ ఓఎస్ అప్‌డేట్స్‌ను, 6 ఏళ్ల వరకు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను అందించనున్నట్లు కంపెనీ చెబుతోంది. ఈ ఫోన్లలో వెనుక వైపు 50 మెగాపిక్సల్ మెయిన్ కెమెరా ఉంది. మరో 50 మెగాపిక్సల్ 3.5ఎక్స్ పెరిస్కోప్ టెలిఫోటో కెమెరాను ఏర్పాటు చేశారు. ముందు వైపు 50 మెగాపిక్సల్ కెమెరా ఉంది. ఇక సాధారణ




మోడల్‌లో వెనుక వైపు 8 మెగాపిక్సల్ అల్ట్రా వైడ్ కెమెరా ఉండగా, ప్రొ మోడల్‌లో వెనుక వైపు 50 మెగాపిక్సల్ అల్ట్రా వైడ్ కెమెరాను ఏర్పాటు చేశారు.భారీ బ్యాటరీ.రెనో 14 ఫోన్‌లో 6000ఎంఏహెచ్ బ్యాటరీ ఉండగా ప్రొ మోడల్‌లో 6200 ఎంఏహెచ్ బ్యాటరీ లభిస్తుంది. ఈ రెండింటికీ 80 వాట్ల ఫాస్ట్ చార్జింగ్‌ను అందిస్తున్నారు. 50 వాట్ల వైర్‌లెస్ చార్జింగ్‌కు సపోర్ట్ కూడా లభిస్తుంది. ఈ రెండు ఫోన్లలోనూ పలు రకాల ఏఐ ఫీచర్లను కూడా వినియోగదారులు పొందవచ్చు. ఏఐ ఎడిటర్, ఏఐ లైవ్ ఫొటో, లైవ్ ఫొటో ఎక్స్‌పర్ట్ వంటి ఏఐ ఫీచర్లను ఈ ఫోన్లలో పొందవచ్చు. 8జీబీ, 12జీబీ ర్యామ్, 256జీబీ, 512జీబీ స్టోరేజ్ ఆప్షన్లను అందిస్తున్నారు. ఈ రెండు ఫోన్లకు గొరిల్లా గ్లాస్ ప్రొటెక్షన్ లభిస్తుంది. 5జి, డ్యుయల్ 4జి వీవోఎల్‌టీఈ, వైఫై 6, బ్లూటూత్ 5.4, యూఎస్‌బీ టైప్ సి, ఎన్‌ఎఫ్‌సీ వంటి ఇతర ఫీచర్లను కూడా ఈ ఫోన్లలో యూజర్లు పొందవచ్చు.ధర వివరాలు..ఒప్పో రెనో 14 స్మార్ట్‌ఫోన్‌కు చెందిన 8జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.37,999 ఉండగా, 12జీబీ ర్యామ్, 256జీబీ మోడల్ ధర రూ.39,999గా ఉంది. 12జీబీ ర్యామ్, 512జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.42,999గా ఉంది. అలాగే ఒప్పో రెనో 14 ప్రొ స్మార్ట్ ఫోన్ కు చెందిన 12జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.49,999 ఉండగా, 12జీబీ ర్యామ్, 512జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.54,999గా ఉంది. ఈ ఫోన్లను అన్ని ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్స్‌లో జూలై 8వ తేదీ నుంచి విక్రయించనున్నారు. లాంచింగ్ సందర్భంగా ఈ ఫోన్‌పై 10 శాతం ఇన్ స్టంట్ క్యాష్ బ్యాక్‌ను పొందవచ్చు. జీరో డౌన్ పేమెంట్‌తో ఈ ఫోన్‌ను కొనే సౌకర్యం అందిస్తున్నారు.

# రీఛార్జ్‌లపై ఏడాదికి 24 రోజులు అదనపు గడువు.

దేశంలోని ప్రముఖ టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియాహ్యాండ్‌సెట్ వినియోగదారుల కోసం నూతనంగా వీ గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆరంభించింది. ఈ వినూత్న పథకం ద్వారా, రూ. 199 ఆపై విలువ కలిగిన అపరిమిత ప్రీపెయిడ్ వాయిస్ ప్యాక్‌లపై వినియో గదారులు సంవత్సరానికి మొత్తం 24 రోజుల అదనపు గడువు ప్రయోజనం అందుకోనుం ్నారు. పథకం వివరాలు..ఈ కార్యక్రమం కింద, రూ. 199 అంతకంటే ఎక్కువ విలువ గల ప్రతి అపరిమిత వాయిస్ రీఛార్జ్ ప్యాక్‌పై 2 రోజుల అదనపు గడువును కస్టమర్ ఖాతాలో జమ చేస్తారు. ఈ 24 రోజుల అదనపు గడువు 12 నెలల వ్యవధిలో క్రెడిట్ అవుతుంది. ఉద్దేశమిదే..వాయిస్ మాత్రమే వాడే వారు, లేదా తక్కువ డేటా వినియోగించే ప్రీపెయిడ్ కస్టవ ర్లు ఎదుర్కొనే దీర్ఘకాల సమస్యను పరిష్కరించే లక్ష్యంతో ఇది రూపొందించ బడింది. సంప్రదాయ 28 రోజుల ప్యాక్‌లతో, వినియోగదారులు తరచుగా ఒకే క్యాలెండర్ నెలలో రెండుసార్లు రీఛార్జ్ చేయాల్సి వస్తుంది. కొన్నిసార్లు సేవలు మధ్యలో ఆగిపోతాయి. “వీ గ్యారెంటీ” ప్రారంభంతో, కస్టమర్‌లు ఇకపై సాధారణ 28 రోజులకు బదులుగా 30 రోజుల సర్వీస్ గడువు పొందుతారు. ఇది ప్రతి నెలా ఒకే రీఛార్జ్‌తో సరిపెట్టుకోవడానికి వీలు కల్పిస్తుంది. 28 రోజుల కన్నా ఎక్కువ గడువు ఉన్న రీఛార్జ్‌లలో సైతం, ఈ అదనపు రెండు రోజులు రీఛార్జ్ సైకిల్‌లో ఏర్పడే అంతరాలను పూరించి, ఎక్కువ సౌలభ్యాన్ని నిరంతర సేవలను అందిస్తాయి.ఎవరు అర్హులు?2 హ్యాండ్‌సెట్‌లను ఉపయోగిస్తూ, రూ. 199 ఆపై విలువైన అపరిమిత వాయిస్ రీఛార్జ్ ప్యాక్‌లు కలిగిన ప్రీపెయిడ్ కస్టమర్లందరికీ “వీ గ్యారెంటీ” ప్రయోజనం వర్తిస్తుంది.ప్రయోజ నాలు, గడువు వివరాలు.వీ గ్యారెంటీ పథకం కింద, రూ. 199 రూ. 209 విలువ గల రెండు ప్రముఖ ప్యాక్‌లు అదనపు గడువును అందిస్తాయి. రూ. 199 ప్యాక్‌లో అపరిమిత కాల్స్‌తో పాటూ 2 డేటా 300 లభిస్తాయి. అయితే, అస్సాం, నార్త్ ఈస్ట్, ఒడిశా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్, రాజస్థాన్ సర్కిళ్లలోని కస్టమర్లకు ఇదే ప్యాక్‌పై 3 డేటా అందుతుంది. ఈ ప్యాక్ సాధారణ గడువు 28 రోజులు కాగా, వీ గ్యారెంటీ కింద అదనంగా 2 రోజులు లభిస్తాయి. ఇక రూ. 209 ప్యాక్‌కు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఇందులో అపరిమిత కాల్స్‌తో పాటూ 2 డేటా, 300 కాలర్ ట్యూన్స్ అందించారు. పైన ప్రస్తావించిన ప్రత్యేక సర్కిళ్లకు చెందిన కస్టమర్లకు ఈ ప్యాక్‌లోనూ 3 డేటా కాలర్ ట్యూన్స్ అందుతాయి. ఈ ప్యాక్ సైతం 28 రోజుల సాధారణ గడువును కలిగి ఉండగా, వీ గ్యారెంటీ ద్వారా అదనంగా 2 రోజులు అందుబాటులో ఉంటాయి. ఈ అదనపు గడువు ప్రయోజనం కస్టమర్‌లకు నిరంతర సేవలను అందించడంలో దోహదపడుతుంది.

# లాభాల స్వీకరణకు దిగిన మదుపరులు
# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. ఉదయం నుంచి మార్కెట్లు లాభాల్లో ట్రేడయినా.. చివరి వరకు కొనసాగిం చలేకపోయాయి. మదుపరులు లాభాల స్వీకర ణకు దిగడంతో మార్కెట్లు చివరి సెషన్‌లో నష్టాల్లోకి జారుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,540.74 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,850.09 గరిష్టానికి పెరిగిన సెన్సెక్స్.. 83,850.09 పాయింట్ల కనిష్టానికి చేరింది. చివరకు 170.22 పాయింట్లు పతనమై.. 83,239.47 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 48.10 పాయింట్లు తగ్గి 25,405.30 వద్ద ముగిసింది. అమెరికా, వియత్నాం వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో ప్రపంచ మార్కెట్‌లో సానుకూల పవనాలతో భారత మార్కెట్లు సైతం లాభాల్లో మొదలయ్యా యి.తొలి అర్ధభాగంలో నిఫ్టీ 25,600 పాయి ంట్లకు చేరింది. అయితే, చివరి గంటలో మదుపరుపరులు లాభాల స్వీకరణకు దిగడం తో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయ ్యాయి. అపోలో హాస్పిటల్స్, హీరో మోటోకార్ప్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఓఎన్‌జీసీ, మారుతి సుజుకీ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించాయి. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, కోటక్ మహీంద్రా



బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే మెటల్, రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంక్, టెలికాం సూచీలు పాయింట్లు తగ్గి 25,40 5.30 వద్ద ముగిసింది. అమెరికా, వియత్నాం వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో ప్రపంచ మార్కె ట్‌లో సానుకూల పవనాలతో భారత మార్కెట్లు సైతం లాభాల్లో మొదలయ్యా యి. ఒక్కొక్కటి 0.5 శాతం క్షీణించాయి. ఫార్మా, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్, ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్ 0.3–1 శాతం పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్‌తో కలిపి విస్తృత సూచీలు వరుసగా మూడో సెషన్‌లో క్షీణించాయి. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ రెండురోజుల పతనాన్ని అధిగమించి 0.5 శాతం పెరిగాయి. బీఎస్‌ఈలో 140కి పైగాస్టాక్‌ల52 వారాల గరిష్ట స్థాయికి చేరాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రామాయణం కేవలం కథ కాదు.. మన సంస్కృతి

బాలీవుడ్ నటుడు రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం రామాయణం. ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా మాట్లాడుతూ.. రామాయణం కేవలం ఒక కథ కాదని, అది మన సంస్కృతికి, మన సత్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడిని దగ్గర చేసే కథ.. రామాయణంతో, మేము చరిత్రను తిరిగి చెప్పడం మాత్రమే కాదుబీ మేము మా వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాము. మనం ఇంతకు ముందు తీసిన చాలా రామాయణం సినిమాలను చూశాం. కానీ ఈ వెర్షన్ వాటి కంటే భిన్నంగా ఉండబోతుందంటూ నమిత్ చెప్పుకోచ్చాడు.'రామాయణం' చిత్రం "ది ఇంట్రడక్షన్" పేరుతో ఒక గ్లింప్స్ వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో రామాయణంలోని కొన్ని ముఖ్య సన్నివేశాలు, విజువల్స్, మరియు రాముడిగా రణబీర్ కపూర్, రావణుడిగా యష్ లుక్స్‌ను చూపించింది. ఈ సినిమా వీఎఫ్ఎక్స్, సౌండ్ రామాయణం కేవలం ఒక కథ కాదని, అది మన సంస్కృతికి, మన సత్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడిని దగ్గర చేసే కథ.. రామాయణంతో, మేము చరిత్రను తిరిగి





చెప్పడం మాత్రమే కాదుబీ మేము మా వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాము.డిజైన్, విజువల్స్ అద్భుతంగా ఉన్నాయని ప్రేక్షకుల నుండి ప్రశంసలు అందుకు ంటున్నాయి. నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తు పేరుతో ఒక గ్లింప్స్ వీడియోను న్న ఈ చిత్రంలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, యష్ రావణుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా, మేము చరిత్రను తిరిగి చెప్పడం మాత్రమే కాదుబీ మేము మా వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాము. మనం ఇంతకు ముందు తీసిన చాలా రామాయణం సినిమాలను చూశాం. కానీ ఈ వెర్షన్ వాటి కంటే భిన్నంగా ఉండబోతుందంటూరవి దూబే లక్ష్మణుడిగా నటిస్తున్నారు. ఈ సినిమాకు హాలీవుడ్ సంగీత దర్శకుడు హన్స్ జిమ్మెర్, ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం 2026 దీపావళికి, రెండవ భాగం2027 దీపావళికి విడుదల కానున్నాయి.

# పేరుకి ఏసీ టెక్నీషియన్..65కి పైగా సినిమాలు పైరసీ

తెలుగు చిత్రసీమను పైరసీ ఎంత భయ భ్రాంతులకి గురి చేస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే పైరసీ మాఫియాలో కీలక పాత్ర పోషిస్తున్న కిరణ్‌కుమార్ ఎట్టకేలకు సైబర్ క్రైమ్ పోలీసులకి చిక్కాడు. ఏపీకి చెందిన ఈ నిందితుడు గతంలో ఏసీ టెక్నీషియన్‌గా పనిచేసేవాడు. కానీ, ఇప్పుడు అతని పేరు తెలుగు చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. వెండితెరపై విడుదలవుతున్న సినిమాలను ఫోనులో రికార్డ్ చేసి, వాటిని టెలిగ్రామ్ గ్రూపుల్లో షేర్ చేయడం ద్వారా పైరసీ స్కామ్ నిర్వహిస్తూ, పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసేవాడు.సైబర్ క్రైమ్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, కిరణ్ ఇప్పటివరకు 65 సినిమాలను పైరసీ చేశాడు. సినిమా విడుదలైన తరువాత వాటిని వెంటనే రికార్డ్ చేసి టెలిగ్రామ్ లో లీక్ చేసేవాడు. ఒక్కో సినిమాకు 300 డాలర్లు చెల్లించి, క్రిప్టో కరెన్సీ రూపంలో కమిషన్లు పొందేవాడు. ఈ విధంగా, నెలకు రూపీ 80,000 వరకు ఆర్జించి, చిత్ర పరిశ్రవ ుకు భారీ నష్టం కలిగించాడు. ఈ వ్యవహారంపై ఫిలిం ఛాంబర్ యాంటీపైరసీ సెల్ ప్రతినిధి మణీంద్రబాబు ఫిర్యాదు చేయడంతో, సైబర్





క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి, కిరణ్ ను అరెస్ట్ చేశారు. నిందితుడు 2019 నుండి ఈ క్రియాశీలంగా పైరసీ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.తెలుగు ఫిలిం ఛాంబర్ ఇచ్చిన వివరాల ప్రకారం, గత ఏడాది పైరసీ వల్ల ఇండస్ట్రీకి దాదాపు రూ.3,500 కోట్లు నష్టం జరిగినట్లు అంచనా . ఈ తరహా కార్యకలాపాలు వందలాది మంది చిత్రనిం ర్మాతలు, రచయితలు, నటులు, నిర్మాతలు చేసిన కష్టానికి ప్రతికూలంగా మారి, వారి శ్రమను దెబ్బతీయడం జరుగుతుంది. ఈ పైరసీ విషయంలో టాలీవుడ్ ప్రముఖులు, చిత్రని ర్మాతలు, మరియు దర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వందలాది మంది అనేక సంవత్స రాల కష్టంతో కోట్లు పెట్టి నిర్మిస్తున్న సినిమా లను పైరసీ చేయడం దారుణం. పైరసీ చేస్తున్న వారికి కఠిన శిక్షలు వేయాల్సిన అవసరం ఉంది అని పలువురు ప్రముఖులు చెప్పుకొస్తున్నారు.

# నైజాం ఏరియా పంపిణీలో మారుతున్న సమీకరణాలు

రాజకీయాల్లోనే కాదు సినిమా రంగంలోనూ శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరంటారు. కొన్ని సంఘటనలు చూసినప్పుడు అది నిజమే అనిపిస్తుంది. కొన్ని విజయాలు కొందరికి కలిపితే, కొన్ని పరాజయాలు మరి కొందరిని దూరం చేస్తాయి. అయితే ఈ జయాపజయాలే కాదు... మనుషులు వ్యవహార తీరు సైతం బంధాలపై ప్రభావం చూపుతుంటుంది. కొంతకాలంగా దిల్ రాజు తో అత్యంత సన్నిహితంగా ఉన్న యువ నిర్మాత, సితార ఎంటర్ టైన్ మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ ఇప్పుడు దూరం జరుగుతున్నట్టుగా అనిపిస్తోందని సినిమా వర్గాల్లో చర్చ మొదలైంది.నిర్మాతగానే కాకుండా పంపిణీ దారుడిగానూ ఎస్వీసీ అధినేత దిల్ రాజుకు మంచి పేరుంది. ఆయన సొంత సినిమాలతో పాటు బయటి నిర్మాతల సినిమాలను సైతం పంపిణీ చేస్తుంటారు. నైజాంతో పాటు ఉత్తరాంధ్రలోనూ దిల్ రాజు చేతిలో పలు థియేటర్లు ఉండటంతో ఈ రెండు ప్రాంతాల్లో పంపిణీకి ఆయన ప్రాధాన్యం ఇస్తుంటాడు. దాంతో సహజంగానే దిల్ రాజుతో తోటి నిర్మాతలు సన్నిహితంగా ఉంటారు. అలానే తమ చిత్రాలను పంపిణీ చేసి పెట్టమని దిల్ రాజును కోరుతుంటారు. ఆ రకంగా నిర్మాతగానే కాదు పంపిణీ దారుడు, ఎగ్జిబిటర్ గా దిల్ రాజు తనదైన ముద్రను వేశారు.ప్రస్తుతం తెలుగు సినిమా రంగంలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, యూవీ క్రియేషన్స్ వంటి సంస్థలు యేడాదికి మూడు అంతకంటే ఎక్కువ సినిమాలను నిర్మిస్తున్నాయి. అలానే దిల్ రాజు ఎప్పటి నుండో యేడాదికి మూడు, నాలుగు సినిమాల పైనే ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇక నైజాం డిస్ట్రిబ్యూషన్ రంగంలో ఏషియన్ ఫిలిమ్స్, సురేశ్ ప్రొడక్షన్స్, గీతా ఆర్ట్స్ తో పాటు మైత్రీ మూవీ మేకర్స్ కు కూడా దిల్ రాజుకు ప్రధాన పోటీదారులుగా ఉన్నాయి.సూర్యదేవర నాగవంశీ తన సినిమాల






పంపిణీని ఇప్పటి వరకూ నైజాంలో పంపిణీ చేసే బాధ్యతలను దిల్ రాజు కే అప్పగిస్తూ వచ్చారు. వీరిద్దరి మధ్య మంచి బాండింగ్ ఉంది. అందుకనే ఈ యేడాది సంక్రాంతికి దిల్ రాజు సొంత సినిమాలు 'గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం' ఉన్నా కానీ... తాను నిర్మించిన 'డాకు మహారాజ్' మూవీ పంపిణీని నైజాంలో దిల్ రాజుకే ఇచ్చారు నాగవంశీ. హిందీ చిత్రం 'వార్ -2' రెండు తెలుగు రాష్ట్రాల హక్కులను సొంతం చేసుకున్న సితార ఎంటర్ టైన్ మెంట్స్ ఇప్పుడా సినిమా నైజాం పంపిణీ హక్కుల్ని దిల్ రాజుకు ఇవ్వలేదు. సరికదా...దిల్ రాజుతో తోటి నిర్మాతలు సన్నిహితంగా ఉంటారు. అలానే తమ చిత్రాలను పంపిణీ చేసి పెట్టమని దిల్ రాజును కోరుతుంటారు. ఆ రకంగా నిర్మాతగానే కాదు పంపిణీ దారుడు, ఎగ్జిబిటర్ గా దిల్ రాజు తనదైన ముద్రను వేశారు.ప్రస్తుతం తెలుగు సినిమా రంగంలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, దిల్ రాజు వైరి వర్గంగా భావించే మైత్రీ మూవీ మేకర్స్ కు ఇచ్చినట్లు సమాచారం. నాగవంశీ తీసుకున్న ఈ నిర్ణయం చాలామందిని షాక్ కు గురిచేసింది. ఎంతో కాలంగా తమతో ఉన్న దిల్ రాజును కాదని నాగవంశీ మైత్రీ మూవీస్ డిస్ట్రిబ్యూషన్ కు ఎందుకు ఇచ్చారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిపోయింది. నాగవంశీ తీసుకున్న ఈ నిర్ణయానికి కారణం ఏమిటనేది తెలియ రాలేదు. ఎందుకంటే 'వార్ -2'తో వస్తున్న 'కూలీ' సినిమా హక్కుల్ని సునీల్ నారంగ్ కు చెందిన ఏసియన్ ఫిలిమ్స్ సంస్థ పొందింది. సో... దాన్ని తట్టుకోవాలంటే మైత్రీ చేతుల్లో 'వార్ -2'ను పెడితేనే బెటర్ అని నాగవంశీ భావించారా, లేక ఇటీవల మెగా ఫ్యామిలీకి దిల్ రాజుకు మధ్య ఏర్పడిన దూరం కూడా దీనికి కారణమా? అనేది తెలియాల్సి ఉంది. ఒకవేళ దిల్ రాజును పూర్తి స్థాయిలో నాగవంశీ దూరం పెడితే మాత్రం... తెలంగాణలో సినిమాల పంపిణీ రంగంలో ఈక్వేషన్స్ భారీగా మారే ఆస్కారం ఉంది. మరి దీనికి ప్రతిగా దిల్ రాజు ఎలాంటి ఎత్తు వేస్తారో చూడాలి.

# భర్తతో గొడవలు విడాకులు తీసుకోబోతున్న నయనతార

ఈ మధ్య సెలబ్రిటీల విడాకుల వార్తలు టాలీవుడ్‌లో ఎంత చర్చనీయాంశంగా మారుతున్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చిన్న చిన్న కారణాలకి విడాకులు తీసుకుంటూ అభిమానులని ఆందోళనకి గురి చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం సమంత, నాగ చైతన్య విడాకుల వ్యవహారం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఎంతో అన్యోన్యంగా ఉండే ఈ జంట అనుకోని కారణాల వలన విడాకులు తీసుకొని అభిమానులని తీవ్ర నిరాశకి గురి చేశారు. ఆ తర్వాత ధనుష్, అమీర్ ఖాన్, ఏఆర్ రెహమాన్ వంటి ప్రముఖులు కూడా విడాకుల బాట పట్టారు. ఇక ఇప్పుడు లేడీ సూపర్ స్టార్ నయనతార విడాకులు తీసుకోబోతున్నారన్న వార్తలు ఇప్పుడు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి.చిత్రసీమలో స్టార్ హీరోయిన్‌గా సంతోషంగా గడుపుతుంది.తాజాగా, నయనతార తన సోషల్ మీడియాలో ఓ ఆసక్తికర పోస్ట్‌ను షేర్ చేసి, వైవాహిక జీవితం గురించి కొన్ని కామెంట్లు చేసింది. "తెలివి తక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకున్నప్పుడు, మ్యారేజ్ అనేది పెద్ద మిస్టేక్. నీ భర్త చేసే పనులకు నువ్వు బాధ్యత వహించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే పురుషులు సాధారణంగా మెచ్యూర్ కాదు.పేరు సంపాదించిన నయనతార, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో తన అద్భుతమైన నటనతో మంచి పేరు తెచ్చుకుంది. ముఖ్యంగా తమిళ సినిమాల్లో ఆమె క్రేజ్ వేరు. స్టార్ హీరోలతో సమానమైన పాపులారిటీ దక్కించుకున్న ఈ భామ లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తూ ప్రత్యేక క్రేజ్ సంపాదించుకుంది. ఇక విఘ్నేష్ శివన్ అనే దర్శకుడిని ప్రేమించి వివాహం చేసుకున్న నయనతార, సరోగసి ద్వారా ఇద్దరు పిల్లలకి జన్మనిచ్చింది. ప్రస్తుతం తన భర్త, పిల్లలతో వైవాహిక జీవితాన్ని సంతోషంగా గడుపుతుంది.తాజాగా, నయనతార తన సోషల్ మీడియాలో ఓ ఆసక్తికర పోస్ట్‌ను షేర్ చేసి, వైవాహిక జీవితం గురించి కొన్ని కామెంట్లు చేసింది. "తెలివి తక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకున్నప్పుడు, మ్యారేజ్ అనేది పెద్ద మిస్టేక్. నీ భర్త చేసే పనులకు నువ్వు బాధ్యత



వహించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే పురుషులు సాధారణంగా మెచ్యూర్ కాదు. ముఖ్యంగా తమిళ సినిమాల్లో ఆమె క్రేజ్ నన్ను ఒంటరిగా వదిలేయండి. నేను ఆల్రెడీ చాలా ఫేస్ చేశా మీవల్ల అని ఆమె పేర్కొంది.ఈ పోస్ట్‌ను ఆమె కొద్దిసేపటికే ఆమె డిలీట్ చేసినప్పటికీ, అప్పటికే అది స్క్రీన్‌షాట్‌ల రూపంలో వైరల్‌గా మారింది. ఈ పోస్ట్ నయనతార, విఘ్నేశ్ శివన్‌ల వైవాహిక జీవితంలో సమస్యలు ఉన్నాయనే అనుమానాలను కలిగిస్తుంది. కొంపదీసి నయనతార కూడా త్వరలో తన వైవాహిక జీవితానికి పులిస్టాప్ పెట్టబోతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ఇండస్ట్రీలో.. ఐకాన్ లొల్లి

భారీ బడ్జెట్ తో కూడిన స్టార్ సినిమా అయినా సరే... టైర్ 2 హీరో నటిస్తున్నా సినిమా అయినా సరే.... ఆడియన్స్ ను ఆకట్టుకోవడానికి ముందుగా కావల్సింది సినిమా టైటిల్. అది ఎంత ఆకర్షణీయంగా ఉంటే సినిమాకు అంత ప్లస్ అవుతుంది. కేవలం టైటిల్ ను చూసే... సినిమాలో ఏదో విషయం ఉంది అనుకునేవాళ్లు చాలా మంది ఉంటారు. స్టోరీ గురించి ఒక్క మాటలో చెప్పేందుకు, హీరోకు ఎలివేషన్ ఇచ్చేందుకు కూడా ఈ టైటిలే ప్రధానం. అందుకే మంచి టైటిల్ పెట్టడం మేకర్స్ కు ఎప్పటికీ పెద్ద టాస్క్ గా మారుతుంది. అలాంటి టైటిల్ విషయంలో ఇద్దరు పోటీపడటం సెన్సేషన్ గా మారింది.సినిమా టైటిల్స్ విషయంలో చాలా మందికి ఎదురయ్యే సమస్య... ఆల్ రెడీ రిజిస్ట్రేషన్ చేసుకున్న టైటిల్ ను తమ సినిమాకు పెట్టాలనుకోవడం. తెలిసో, తెలియకో ఒకేసారి ఆ టైటిల్ కోసం పోటీపడటం అప్పుడప్పుడు హాట్ టాపిక్ గా మారుతుంది. ప్రెజెంట్ 'ఐకాన్' (%×ఙశీఅ%) టైటిల్ విషయంలో అదే జరుగుతోంది. అల్లు అర్జున్ కాంబోలో రావాల్సింది 'ఐకాన్' మూవీ. జస్ట్ పోస్టర్ తోనే టైటిల్ కు హైప్ క్రియేట్ చేశాడు డైరెక్టర్. కట్ చేస్తే ఈ మూవీ అనివార్య కారణాలతో ఆగిపోయింది. ఇప్పుడు బన్నీ ప్లేస్ లో మరో హీరోతో దీనిని చేయాలను కుంటున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా.. ఇప్పుడు అదే టైటిల్ పై బన్నీ కన్నేసినట్లు ఓ



న్యూస్ చక్కర్లు కొడుతోందిఅల్లు అర్జున్, అట్లీ కాంబోలో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ మూవీకి 'ఐకాన్' టైటిల్ పెట్టాలనుకుంటున్నారట. పాన్ ఇండియా రేంజ్ తగ్గ టైటిల్ అదని, పైగా యూనిక్ గా ఉందని అటు బన్నీ, అటు అట్లీ భావిస్తున్నారట. పైగా బన్నిని ఇప్పుడు ఫ్యాన్స్ కూడా ముద్దుగా ఐకాన్ స్టార్ అని పిలిచుకుంటున్నారు. దీంతో ఈ టైటిల్ మూవీకి యాప్ట్ గా ఉంటుందని.. త్వరలోనే అధిక రికంగా ప్రకటించాలని అనుకుం టున్నారట. కానీ ఈ మూవీ టైటిల్ శ్రీరామ్ వేణు దగ్గర ఉండట. ఎప్పటికైనా ఈ పేరుతోనే సినిమా తీయాలని శ్రీరామ్ వేణు అనుకుంటున్నారట. అంతేకాక ఈ టైటిల్ ను మరొకరికి ఇచ్చేందుకు ఇష్టపడటం లేదన్న టాక్ నడుస్తోంది. ఇదిలా ఉంటే... అట్లీతో బన్నీ చేస్తున్న సినిమాకు ఐకాన్ తప్ప మరో టైటిల్ సరిపోకపోతే... దిల్ రాజును అడిగి టైటిల్ ను సొంతం చేసుకునే అవకాశం ఉందని ఫిల్మ్ నగర్ సర్కిల్ లో ఓ న్యూస్ చక్కర్లు కొడుతోంది. కానీ ఇప్పటికి వరకు టైటిల్ గురించి వేణు దగ్గర కానీ, దిల్ రాజు దగ్గర గానీ ప్రస్తావన తీసుకురాలేదని తెలుస్తోంది. దీంతో 'ఐకాన్' గా ఏ హీరో ప్రేక్షకుల ముందుకు వస్తాడనేది ఉత్సుకతను కలిగిస్తోంది.

# హీరోగా కొడుకు తొలి సినిమా

ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి కుమారుడు సూర్య సేతుపతి హీరోగా నటించిన తొలి చిత్రం 'ఫీనిక్స్'. ఈ చిత్రం జూలై 04న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రీమియర్ షో చెన్నైలో ఘనంగా జరిగింది. అయితే ఈ కార్యక్రమానికి విజయ్ సేతుపతి ముఖ్య అతిథిగా హాజరై తన కుమారుడిని అభినందించారు. ప్రీమియర్ షో అనంతరం, విజయ్ సేతుపతి తన కుమారుడు సూర్యను మీడియా ముందే ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. ఈ భావోద్వేగ క్షణం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా బృందాన్ని, దర్శకుడు అనల్ అరసును కూడా ఆయన అభినందించారు.'ఫీనిక్స్' ఒక స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. ప్రముఖ స్టంట్ డైరెక్టర్ అనల్ అరసు ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. సూర్యతో పాటు వరలక్ష్మి శరత్ కుమార్, దేవదర్శిని, జె విఘ్నేష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంపత్ రాజ్, దిలీపన్, ముత్తుకుమార్, హరీష్ ఉత్తమన్, అజయ్ ఘోష్ వంటి వారు సహాయక పాత్రల్లో నటించారు.సూర్య గతంలో 'నానుమ్ రౌడీ





ధాన్', 'సింధుబాద్' వంటి చిత్రాల్లో బాలనటుడిగా కనిపించినప్పటికీ, 'ఫీనిక్స్'తో పూర్తి స్థాయి హీరోగా పరిచయం అవుతున్నాడు. ఈ సినిమా కోసం సూర్య తన బరువును 120 కిలోల నుండి తగ్గించుకోవడానికి దాదాపు ఒకటిన్నర సంవత్సరం పాటు కష్టపడ్డాడని, మిక్స్ మార్షల్ ఆర్ట్స్‌కూడానేర్చుకున్నాడనిఇటీవలేల్లడించాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861